మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 160 | మంగళవారం 16 - 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028




## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు



## లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ

### సింగపూర్ కంపెనీలతో చంద్రబాబు చర్చలు

- సింగపూర్‌కు చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం
- ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన ముఖ్యమంత్రి
- రాష్ట్రంలో భారీ సప్లై చైన్ సిటీ ఏర్పాటుపై వైసీహెచ్ గ్రూప్‌తో చర్చలు
- హార్టికల్చర్ అభివృద్ధికి ప్రణాళికలు ఉన్నాయని వెల్లడి
- రాష్ట్రానికి ఉన్న అనుకూలతలను చూసి పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం



## హైదరాబాద్ నివాసంలో లోకేశ్ దంపతుల పూజలు

మహాశివుడికి మహాన్యాసక రుద్రాభిషేకం నిర్వహణ



## అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

### స్వాగతిస్తూ ఎక్స్ వేదికగా మోడీ ప్రకటన

అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్వాగతించారు. ఉద్రిక్తతలను ముగించేందుకు ఇరుదేశాలు ఓ అంగీకారానికి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో మోదీ పోస్ట్ చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడింది. ఎన్నో దేశాల్లో ప్రాణనష్టం వాటిల్లింది.



## శ్రీశైలంలో కిషన్ రెడ్డి దంపతులు



## అమెరికా మిస్సోరిలో కుప్పకూలిన విమానం

### ప్రమాదంలో 12 మంది దుర్మరణం

అమెరికాలోని మిస్సోరీ రాష్ట్రంలో ఓ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న 12 మంది చనిపోయారు. స్కైడైవింగ్ చేసే వారిని తీసుకెళ్తుండగా బట్లర్ మెమోరియల్ ఎయిర్‌పోర్ట్ సమీపం లో ఈదుర్ఘటన జరిగింది. ప్లేన్ టేకాఫ్ అయిన తర్వాత రన్‌వేకు సుమారు 300 గజాల దూరంలో క్రాష్ అయింది. చనిపోయిన వారిలో 11 మంది స్కైడైవర్లు, ఒక పైలట్ ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి...



- 'కాక్‌రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై జైపూర్‌లో దాడి
- నీట్ లీక్, నిరుద్యోగంపై నిరసన తెలుపుతుండగా ఘటన
- కేంద్ర మంత్రి రాజీనామా డిమాండ్‌తో ఆందోళన
- అభిజీత్‌పై మూకదాడికి సంబంధించిన వీడియోలు వైరల్
- యువతలో ఈ పార్టీకి ఆన్‌లైన్‌లో భారీ మద్దతు

యువతలో ఆన్‌లైన్‌లో సంచలనంగా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి జరిగింది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో సోమవారం ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనపై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఒక్కసారిగా చెంపపై కొట్టడంతో దీప్కే ఆత్మరక్షణ కోసం ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది. నీట్ పేపర్ లీక్, దేశంలో నిరుద్యోగం, విద్యా వ్యవస్థలోని లోపాలపై సీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జైపూర్‌లోని

## ఆర్చరీలో డబుల్ గోల్డ్

### ధీరజ్‌పై ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసలు

- ఆర్చరీ వరల్డ్ కప్‌లో రెండు స్వర్ణాలు సాధించిన ధీరజ్ బొమ్మదేవర
- విజయవాడ ఆర్చర్ ధీరజ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు
- మిక్స్‌డ్ టీమ్, వ్యక్తిగత రికర్వ్ విభాగాల్లో స్వర్ణ పతకాల కైవసం
- భారత ఆర్చరీకి ఐదేళ్ల తర్వాత వ్యక్తిగత విభాగంలో స్వర్ణం
- ధీరజ్ విజయం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడిన ముఖ్యమంత్రి



విజయవాడకు చెందిన యువ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవరపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. టర్కీలోని అంటాల్యాలో జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్-3 పోటీల్లో ధీరజ్ రెండు స్వర్ణ పతకాలు సాధించి చరిత్ర సృష్టించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో ధీరజ్ అసాధారణ ప్రదర్శన కనబరిచారు. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కుంకుమ్ అనిల్ మోహాోద్‌తో కలిసి దక్షిణ కొరియా అగ్రశ్రేణి జోడీని ఓడించి స్వర్ణం కైవసం చేసుకున్నారు. అనంతరం అదే రోజు జరిగిన పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఫైనల్‌లో ఒలింపిక్ పతక విజేత లీ వూ-సియోక్‌పై 7-3 తేడాతో ఘనవిజయం సాధించి, తన కెరీర్‌లో తొలి వ్యక్తిగత వరల్డ్ కప్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఘనతపై ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. "బలమైన ప్రత్యర్థులపై అద్భుత ప్రదర్శన కనబర్చి ధీరజ్ సాధించిన ఈ విజయం రాష్ట్రానికే కాకుండా యావత్ దేశానికి

## దేశ సమగ్రత, శ్రేయస్సు లక్ష్యంగా జనసేన ఆవిర్భావం



- 12 ఏళ్ల ప్రస్థానంలో అనేక పోరాటాలు..విజయాలు..పరాజయాలు
- ఆచరణాత్మక విధానాలతో పయనం వల్లే పార్టీ నిలబడింది
- 21 ఎమ్మెల్యేలను, 3 ఎంపి స్థానాలను గెల్చుకోగలిగాం
- తెలంగాణ ఏర్పాటునుకాదు.. విభజన తీరునే వ్యతిరేకించాం
- మార్పు కోసం ఎవరైనా ప్రయత్నించ వచ్చు
- అందుకు కాక్రోచ్ జనతా పార్టీయే ఉదాహరణ
- జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం సభలో పవన్ కళ్యాణ్

## మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు



- కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌పై రేవంత్ విమర్శలు
- ఐఆర్ఎఫ్‌సీ రుణం నిలిపేశారన్న వాదన
- ఎన్‌ఓసీ ఇస్తే చాలన్న సీఎం
- బీజేపీ, బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు
- హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపణ

## యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ 2026 ఫలితాలు విడుదల

- మెయిన్స్ పరీక్షకు 13,343 మంది అభ్యర్థుల అర్హత
- మొత్తం 1,016 పోస్టుల భర్తీకి కొనసాగుతున్న ప్రక్రియ
- జూన్ 19 నుంచి 28 వరకు మెయిన్స్‌కు దరఖాస్తుల స్వీకరణ



## రామాయణంపై వ్యాఖ్య..

### నటుడు ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో ఫిర్యాదు

- నటుడు ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు
- రామాయణం, శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణ
- బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఈ ఫిర్యాదు దాఖలు
- మతవిద్వేషాలను రెచ్చగొట్టే సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని వినతి
- కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో చేసిన వ్యాఖ్యల ఆధారంగా ఈ ఫిర్యాదు

ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో సోమవారం క్రిమినల్ ఫిర్యాదు దాఖలైంది. రామాయణం, హిందూ



# శ్రీశైలంలో కిషన్ రెడ్డి దంపతులు

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను సోమవారం ఉదయం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి దంపతులు శ్రీ స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేద ఆశీర్వచనాలు పలుకగా, ఈవో స్వామి వార్ల శేష వస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు.

# కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి...

షహీద్ స్మారక్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం జరుగుతుండగానే అభిజీత్ దీప్కేపై ఈ దాడి జరిగింది. ఆందోళన చేస్తున్న అభిజీత్‌ను ఓ గుంపు అడ్డుకుని దాడికి పాల్పడింది. దాంతో, అభిజీత్ పై దాడికి పాల్పడిన వారిని పట్టుకుని కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలు చితకబాదారు. కొందరు యువతను 'బొద్దింకలు' అంటూ సీజేఐ చేసిన ఓ వివాదాస్పద వ్యాఖ్యకు వ్యంగ్యాస్త్రంగా, అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో చదువుతున్న 30 ఏళ్ల అభిజీత్ దీప్కే మే నెలలో 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రారంభించారు. అనతికాలంలోనే ఈ ఉద్యమం యువతను ఆకట్టుకుని ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. గతంలో ఢిల్లీ, పుణె నగరాల్లో నిరసనలు చేపట్టిన ఈ బృందం, జైపూర్‌లోనూ ఆందోళనకు పిలుపునిచ్చింది. అయితే, క్షేత్రస్థాయిలో నిరసన తెలుపుతుండగా ఆయనపై దాడి జరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# ఆర్చరీలో డబుల్ గోల్డ్:

గర్వకారణం. ఈ ఘనత ఎందరో యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది" అని పేర్కొన్నారు. ధీరజ్‌తో పాటు కుంకుమ్ మోహోద్‌ను, భారత బృందాన్ని కూడా ఆయన అభినందించారు. భారత ఆర్చరీ రంగానికి ఈ విజయం ఒక మైలురాయిగా నిలిచింది. దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత, ఒక భారతీయ పురుష ఆర్చర్ వరల్డ్ కప్‌లో వ్యక్తిగత స్వర్ణ పతకం సాధించడం విశేషం.

# మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

హైదరాబాద్ విస్తరణను అడ్డుకుంటుందని కేందమంత్రి జి. కిషన్ రెడ్డేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో టేకోవర్ కావాల్సిన ఐఆర్ఎఫ్‌సీ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున అంతా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. కానీ, కిషన్‌రెడ్డి తన సహచర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. రుణం మంజూర్ కాకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. జపాన్ నుంచి నిధులు కూడా వచ్చాయని రేవంత్ తెలిపారు. కానీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజకీయంగా నష్టం జరుగుతుందనే కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసే మెంట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై కేంద్రాన్ని అడిగితే.. కింద సమస్యలు ఉన్నాయని తెలిపినట్లు వెల్లడించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని, అంతా మేమే భరిస్తాం, కేవలం ఎన్‌ఓసీ ఇవ్వండి కేంద్రం భాగస్వామ్యం లేకుండా నిర్మిస్తామన్నాం. సమస్యలపై చర్చిద్దామంటే కిషన్‌రెడ్డి సమయం ఇవ్వట్లేదని రేవంత్ అన్నారు. ఆయనపై ఎలాంటి కోపం లేదని తెలిపారు. కేవలం ఆయన నుంచి సహకారం మాత్రమే కోరుకుంటున్నానన్నారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతి, నిధులు ఇచ్చారని, విశాఖ మెట్రో నిర్మాణానికి కూడా అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, హైదరాబాద్ మెట్రోకు నిధులతో పాటు అనుమతులూ లేవని విమర్శించారు. అక్కడే వివక్ష ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని ఆరోపించారు. కేసీఆర్‌కు కిషన్ రెడ్డి లొంగిపోయారని రేవంత్ ఆరోపించారు. ఆయనకు అంత తెలివిలేదంటూ ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ చెప్పినట్లు నడుచుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి వెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెట్రో నిర్మాణాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించలేదన్నారు. ఇప్పుడు దాన్ని సరిచేసుకుంటామంటే వివిధ రకాలుగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు.

# యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ 2026 ఫలితాలు విడుదల

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష 2026 ఫలితాలను సోమవారం (జూన్ 15) విడుదల చేసింది. ఈ పరీక్షలో దేశవ్యాప్తంగా మొత్తం 13,343 మంది అభ్యర్థులు తదుపరి దశ అయిన మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించారు. అర్హత సాధించిన అభ్యర్థుల రోల్ నంబర్లతో కూడిన జాబితాను యూపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్ బజాంఎ.త్రశీజ.ఱఅలో అందుబాటులో ఉంచింది. ఈ ఏడాది మే 24న దేశవ్యాప్తంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించారు. మొత్తం 1,016 సివిల్ సర్వీసెస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా, మెయిన్స్‌కు ఎంపికైన వారి జాబితాను నేడు ప్రకటించారు. గతేడాది 1,087 ఖాళీలకు 14,161 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. మెయిన్స్‌కు అర్హత పొందిన అభ్యర్థులు తప్పనిసరిగా జూన్ 19 నుంచి జూన్ 28, 2026 మధ్య యూపీఎస్సీ పోర్టల్‌లో లాగిన్ అయి డిటైల్డ్ అప్లికేషన్ ఫామ్ (ణూఖీ-×) నింపాల్సి ఉంటుంది. ఈ సమయంలోనే రూ.200 పరీక్ష ఫీజును చెల్లించాలి. అయితే, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు నుంచి మినహాయింపు కల్పించారు. అభ్యర్థులు సాధించిన మార్కులు, కటాఫ్ మార్కులు, ఆన్సర్ కీలను సివిల్ సర్వీసెస్ 2026 తుది ఫలితాలు వెలువడిన తర్వాతే ప్రకటిస్తామని యూపీఎస్సీ స్పష్టం చేసింది. ఏవైనా సందేహాలుంటే యూపీఎస్సీ కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చని సూచించింది.

# రామాయణంపై వ్యాఖ్య..

దేవతలపై ఆయన చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ బీజేపీ నేత, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడు జి. భానుప్రకాశ్ రెడ్డి ఈ ఫిర్యాదు చేశారు. తిరుపతిలోని నాలుగో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌తో పాటు పలు బహిరంగ వేదికలపై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన శ్రీరాముడు, లక్ష్మణుడు దక్షిణాదిపై (లంకగా పోలుస్తూ) దండయాత్ర చేశారని, ఇది ఆర్యుల-ద్రావిడుల విభజనను ప్రోత్సహించేలా ఉందని ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించినట్లు భానుప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు వాస్తవ విరుద్ధంగా ఉండటమే కాకుండా, ఉద్దేశపూర్వకంగా మతపరమైన విశ్వాసాలను కించపరిచేలా మరియు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో వివరించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), 2023లోని సెక్షన్ 299, 196 కింద కేసు నమోదు చేసి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో ప్రకాశ్ రాజ్ మాట్లాడిన వీడియో ఏప్రిల్ 17న తన దృష్టికి వచ్చిందని భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. రామాయణం, శ్రీరాముడు, లక్ష్మణుడి గురించి ఆయన మాట్లాడిన తీరు అత్యంత అభ్యంతరకరంగా ఉందని తెలిపారు. సమాజంలో విద్వేషాలు రగిల్చేలా, హిందూ దేవతలను మరియు పవిత్ర గ్రంథాలను నిందితుడు ఉద్దేశపూర్వకంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రకాశ్ రాజ్ చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో ఏప్రిల్‌లోనే భానుప్రకాశ్ రెడ్డి ఆయనకు లీగల్ నోటీసులు పంపారు. తన వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు. తాజాగా ఆయన చేసిన ఫిర్యాదును తిరుపతి కోర్టు విచారణకు స్వీకరించింది.

# భారత్‌లో తొలి రేడియోలిగాండ్ థెరపీ.

భారత్‌లో క్యాన్సర్ చికిత్స రంగంలో ఒక ముఖ్యమైన ముందడుగు పడింది. ప్రముఖ ఫార్మా సంస్థ నోవార్టిస్ ఇండియా, అధునాతన ప్రొస్టేట్ క్యాన్సర్ చికిత్స కోసం 'ప్లువిక్టో' (గ్రశ్రీబజఱఅష్శీ) అనే సరికొత్త ఔషధాన్ని దేశంలో ప్రారంభించింది. ఇది భారత్‌లో రెగ్యులేటరీ అథారిటీ ఆమోదం పొందిన మొట్టమొదటి రేడియోలిగాండ్ థెరపీ (=ూ) కావడం విశేషం.

# సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

### ఓపెన్ కాస్ట్‌లత విస్తరణతో సంస్థకు నష్టం
### సింగరేణి బకాయిలు 50వేల కోట్లు చెల్లించాలి
### కార్మికుల హక్కుల కోసం హెచ్ఎంఎస్‌తో కలసి పోరాటం
### బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత

సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ మైన్లను కాపాడుకోవడానికి హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మనం కలిసి పనిచేశాం. నేను ఎక్కడున్నా అనునిత్యం మీ పక్కనే ఉండి పోరాడాను. గతంలో మెడికల్ బోర్డు కోసం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడించిన చరిత్ర మనది. కానీ ఈ ప్రభుత్వంలో.. సర్వసాధారణంగా జరగాల్సిన పనుల కోసం కూడా కార్మికులు రో÷-డడెక్కి పోరాడాల్సి వస్తోంది అంటూ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ, హైదరాబాద్‌లలో ఉండి సింగరేణికి కొత్త బొగ్గు బావులు తేవాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలు.. ఇక్కడికి వచ్చి కార్మికులకే వినతిపత్రాలు ఇస్తూ మభ్యపెడుతున్నారని కవిత మండిపడ్డారు. ఐటీ సమస్యలను తీర్చడంలో, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పుడున్న కార్మికుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నారని.. కానీ వారి పిల్లల చదువుల కోసం సరైన స్కూళ్లు, వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులు లేవని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అన్నింటిలో ప్రైవేట్‌ను తీసుకొచ్చి వైద్యాన్ని ఖరీదు చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే.. కార్మికుల రక్షణ కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం 'తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం' అనే ఐదు కీలక అంశాలతో ముందుకు వచ్చిందని కవిత ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ స్థాయిలో, జేబీసీసీ లో కార్మికుల హక్కుల కోసం హెచ్.ఎమ్.ఎస్. అధ్యక్షుడు రియాజ్‌తో కలిసి టిఆర్ఎస్. సంయుక్తంగా, రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కొత్త పార్టీ స్థాపించాక సింగరేణిలో ఇదే తన మొదటి యాత్ర అని పేర్కొంటూ.. కార్మికుల దీవెనలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని కవిత కాంక్షించారు.

# మెట్రో విస్తరణకు మోకాలడ్డిన కిషన్ రెడ్డి

### హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి
### కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం
### ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా విఫలం
### ఎల్ అండ్ టికి రుణ బదలాయింపును అడ్డుకున్న పెద్దమనిషి
### అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి
### మోడీ హామీల అమలుపై చెప్పండి...నేను రాజీనామాకు సిద్ధం
### మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్ విమర్శలు

మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్-1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్‌అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్‌అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్‌అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు.

# లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ..

ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా సింగపూర్‌కు చెందిన పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వారికి వివరించారు. తన పర్యటనలో భాగంగా తొలిరోజు, ప్రముఖ లాజిస్టిక్స్ సంస్థ వైసీహెచ్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ ఆటోమేటెడ్ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. లాజిస్టిక్స్ రంగానికి ఇది ఎంతో అనుకూలం. మాకు జాతీయ రహదారులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, రైల్వేలతో అద్భుతమైన కనెక్టివిటీ ఉంది. లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం" అని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర అవకాశాలను వివరిస్తూ.. "ఉద్యానవన రంగంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టబోతున్నాం. ఆక్వా సాగులో దేశంలోనే నంబర్ 1 స్థానంలో ఉన్నాం. ఆహార ఉత్పత్తులకు విలువ జోడించి, వాటి ఎగుమతులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఏపీలో అపార అవకాశాలున్నాయి, ఉత్పత్తి రంగంలోనూ పెట్టుబడులు పెట్టవచ్చు" అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉన్న విధానాలు, అనుకూలతలను స్వయంగా పరిశీలించి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆయన సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానించారు.

# హైదరాబాద్ నివాసంలో లోకేశ్ దంపతుల పూజలు

ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి దంపతులు సోమవారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశిష్టమైన సోమవారం సందర్భంగా లోకేశ్ దంపతులు మహాశివుడికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయురారోగ్యాలు, రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రుత్వికుల వేదమంత్రాల నడుమ లోకేశ్, బ్రాహ్మణి దంపతులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కాంక్షిస్తూ లోకేశ్, బ్రాహ్మణి శివారాధన చేశారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వేదోక్తంగా నిర్వహించారు. శివానుగ్రహం కోసం లోకేశ్ కుటుంబం ప్రత్యేక పూజలు చేశారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర సుభిక్షం కోసం మహాశివుడిని లోకేశ్ దంపతులు ప్రార్థించారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అనంతరం ప్రత్యేక హారతులు, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు.

# అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

ఈ యుద్ధాన్ని ముగించేలా అమెరికా, ఇరాన్ అంగీకారం కుదుర్చుకోవడం స్వాగతించే విషయం. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించడం, స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి భరోసా కల్పించడంలో ఈ పరిణామం సాయపడుతుందని భారత్ విశ్వసిస్తోంది. సుస్థిరమైన తుది ఒప్పందానికి దారితీసేలా.. మిగిలిన అంశాల పైనా సానుకూల చర్చలు జరుగుతాయని విశ్వసిస్తున్నాం అని మోదీ రాసుకొచ్చారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేలా ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని టెహ్రాన్ కూడా ధ్రువీకరించింది. దీనిపై స్విట్జర్లాండ్ వేదికగా జూన్ 19న ఇరుదేశాలు సంతకాలు చేయనున్నాయి. హర్మూజ్‌లో అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని తొలగించడం, ఈ జలసంధిని పూర్తిగా తెరవడం, ఇరాన్ చమురుపై ఆంక్షలు తదితర అంశాలపై ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది.

# దేశ సమగ్రత, శ్రేయస్సు లక్ష్యాంగా జనసేన ఆవిర్భావం

జనసేన ప్రారంభించినప్పుడు దేశ సమగ్రత, శ్రేయస్సు తప్ప.. తనకు ఏ ఆలోచనా లేదని ఆ పార్టీ అధ్యక్షుడు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీ స్థాపించినప్పుడు అధికారం వస్తుందో, రాదో కూడా తెలియదన్నారు. 'జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం' పేరిట దిల్లీలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పార్టీ స్థాపించి 12 ఏళ్లు పూర్తయిందని, ఈ ప్రయాణంలో చాలా పోరాటాలు చేశామని, పరాజయాలు ఎదుర్కొన్నామని చెప్పారు. మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా 7 ప్రాథమిక సూత్రాలను వదల్లేదు. నిర్దిష్ట ఆచరణాత్మక విధానంతో 21 ఎమ్మెల్యే స్థానాలు, 3 ఎంపీ స్థానాలను సాధించాం. లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన పార్టీకి.. 20 లక్షలకుపైగా సభ్యత్వాలు వచ్చాయి. ఇటీవల కాలంలో అన్ని ప్రాంతాల నుంచి వేల మంది పార్టీలో చేరుతున్నారు. పార్టీ ప్రయోజనాల కంటే.. దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. దేశ స్ఫూర్తిని కాపాడుకోవడం ఒక రోజుతో అయ్యే పని కాదు. దేశ స్ఫూర్తిని ప్రతితరం ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ఏనాడూ జనసేన అడ్డు చెప్పలేదని పవన్ మరోమారు స్పష్టం చేశారు. 2014లో ఏపీని విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వ్యక్తం చేశాం. విభజన విషయంలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరు.. అసంతృప్తిని, అశాంతిని సృష్టించింది. అప్పటి నుంచి ఇప్పటికీ వారి ధోరణి మారలేదు. జనసేన సభకు అనుమతివ్వకుండా అడ్డుకోవడమే అందుకు ఉదాహరణ. దిల్లీ మెడలు వంచుతాం.. తడాఖా చూపిస్తామంటూ చాలామంది పెద్దలు మాటలు చెబుతారు. వాస్తవానికి అలాంటి నేతలు దిల్లీకి రాగానే వెనక్కి తగ్గుతారు. చాలాసార్లు మనకు మనం తక్కువగా అంచనా వేసుకుంటాం. ప్రతి వ్యక్తి కూడా సమాజంలో మార్పు తీసుకురావొచ్చు. ఈ మధ్య కాక్రోచ్ పార్టీ ఎలా పుట్టుకొచ్చిందో చూస్తున్నాం. కాక్రోచ్ పార్టీని చూస్తే.. చలిచీమల పద్యం గుర్తుకొచ్చింది. చలిచీమలు కూడా బలమైన పామును చంపేస్తాయని పవన్ అన్నారు. ఈ సమావేశంలో మొత్తం ఐదు కీలక తీర్మానాలని ఆమోదించారు. పార్టీ సిద్ధాంతాలు, దేశ అభివృద్ధి దృష్టికోణం, ప్రజాస్వామ్య విలువలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో 'వికసిత్ భారత్ ఆకాంక్షల నుంచి విజయాల వైపు' అనే తీర్మానాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రతిపాదించారు. ఈ తీర్మానం ప్రధానంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో గత 12 ఏళ్ల సుపరిపాలనను ప్రశంసిస్తూ, ఈ కాలాన్ని దేశ ప్రజాస్వామ్య వికాసంలో ఒక కీలక అధ్యాయంగా పేర్కొన్నారు. జనసేన పార్టీ 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతాన్ని బలంగా విశ్వసిస్తుందని మొదటి తీర్మానంలో స్పష్టం చేశారు. దేశ సమగ్రత, ఐక్యత, జాతీయ దృక్పథం, ప్రతి పౌరునికి సమాన న్యాయం వంటి విలువలపై పార్టీకి అచంచలమైన నిబద్ధత ఉందని పేర్కొన్నారు. కులం, మతం, భాష, ప్రాంతాలకు అతీతంగా భారతదేశ వైవిధ్యంలో ఏకత్వమే దేశ బలమని ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. మూడో తీర్మానంగా 'సంక్షోభం నుంచి నమ్మకం వైపు ..ఆంధ్రప్రదేశ్‌లో రెండేళ్ల పునర్నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధి' అనే అంశాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర అభివృద్ధి, పాలనా సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలపై పార్టీ భవిష్యత్తు దిశను ఈ తీర్మానం వివరించింది. నాలుగో తీర్మానంగా 'జనసేన పుష్కర కాల ప్రస్థానం ? త్యాగం, సేవ, ప్రజల నమ్మకం' అనే అంశాన్ని ఆమోదించారు. సామాజిక మార్పు, నైతిక రాజకీయాలు, సమాన అభివృద్ధి లక్ష్యాలతో ప్రారంభమైన జనసేన పార్టీ 12 ఏళ్ల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం ఐదు తీర్మానాల ద్వారా జనసేన పార్టీ తన రాజకీయ సిద్ధాంతాలను, అభివృద్ధి దృక్పథాన్ని, దేశ సమైక్యతపై నిబద్ధతను మరింత స్పష్టంగా ప్రకటించినట్లు సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశం పార్టీ భవిష్యత్తు కార్యాచరణకు దిశానిర్దేశర చేస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. జాతీయవాదం, దేశ సమైక్యత, వికసిత్ భారత్ లక్ష్యాలు, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం, యువత ఆకాంక్షలు వంటి కీలక అంశాలపై విస్తృత చర్చలకు వేదికగా నిలిచింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి వచ్చిన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సుపరిపాలన, జాతీయ భద్రత రంగాల్లో సాధించిన పురోగతిని ప్రస్తావించారు. గత 12 ఏళ్ల పాలన ప్రతి భారతీయుడిలో భరోసా, విశ్వాసాన్ని పెంపొందించిందని అభిప్రాయపడ్డారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంతో దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు.

# విజయోత్సవానికి.. కూటమి కదం తొక్కింది

## ఆదోని నుంచి భారీగా తరలిన టీడీపీ - జనసేన శ్రేణులు

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న విజయోత్సవ కార్యక్రమానికి ఆదోని నియోజకవర్గం నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తెలుగుదేశం పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లప్ప ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా ప్రజలకు సేవలందిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమన్వయంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నాయకత్వానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని చెప్పారు. ఆదోని నియోజకవర్గం నుంచి అన్ని మండలాల నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం కూటమిపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనమని నాయకులు అభిప్రాయపడ్డారు. విజయోత్సవ సభను విజయవంతం చేయాలనే సంకల్పంతో పెద్ద సంఖ్యలో తరలివెళ్లిన కార్యకర్తలు పార్టీ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.



కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని, మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతోందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదోని నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కూటమి ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ తరలింపు కార్యక్రమం నియోజకవర్గంలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులకు దోహదపడుతున్నాయని, అదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రజాసేవలో ముందుండాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విజయోత్సవ సభ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ కూటమి శ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమ స్థలానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు మలిశెట్టి రేణు వర్మ, గాజుల రాజశేఖర్, ఇంద్రనగర్ జనసేన వార్డు ఇన్చార్జి ఐ సి,రాకేష్, టిడిపి కార్యకర్త బాలు యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి..!






## జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా

**వై ఎస్ ఆర్ కడప బ్యూరో చీఫ్, జూన్ 15 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అర్జీదారులు సంతృప్తి చెందేలా. అర్జీల పట్ల బాధ్యతాయుతంగా స్పందించాలని, త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా అన్ని శాఖల అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా తోపాటు సబ్ కలెక్టర్ భావన హాజరై ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు. ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. పెద్దముడియం మండలం బోడి తిప్పనపాడుకు చెందిన రాచకుంట శ్రీనివాసులు.. తనకు కడప జిల్లాలో ఏహెచ్ఏ పోస్టుల భర్తీలో తక్కువ మార్కులు ఉన్నవారికి మరియు నోటిఫికేషన్ రూల్స్ కు వ్యతిరేకంగా పోస్టింగ్ ఇచ్చారని.. తమ ఉద్యోగాలు మాకు వచ్చేలా న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వీరబల్లి మండలం పెద్దవీడు గ్రామంకు చెందిన సి రాజారెడ్డి సర్వే నంబర్ 210, 9లో 45 సెంట్లు భూమిని వేరే వ్యక్తులు ఏపీ ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని.. విచారించి వారి పేరు రద్దుచేసి.. తన పేరుపైన నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రేపల్లె గ్రామానికి చెందిన టీ.దస్తగిరి తన భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించుకున్నారని న్యాయం చేయాలని కోరుతూ అభ్యర్థనను సమర్పించారు. కడప మండలం పకీరుపల్లె కు చెందిన వేల్పుల మంజుల తన భర్త అనారోగ్య కారణాలతో చనిపోయారని.. తన వయస్సు 57 సం.లు ఉన్నాయని వితంతు పెన్షన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.కడప మండలం హరిజనవాడకు చెందిన మన్నెం పేరమ్మ.. తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ అర్జీని సమర్పించారు. గోపవరం మండలంకు చెందిన టి.రమేష్, టీ. పవిత్ర లక ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ పాఠశాల రాయచోటి నుండి వారి పల్లెకు ట్రాన్స్ఫర్ చేయాలని కోరుతూ అర్జీని సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, రంగస్వామి, ఎస్ఎస్ఏ ఏపిసి అనురాధ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థకు 37 వినతులు.

## కమిషనర్ (ఎఫ్.ఏ.సి)శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 15 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 37వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 23మంది వినతులు సమర్పించగా, 14మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా శివజ్యోతి నగర్ దోభిఘాట్ లో మోటార్, షెడ్ మరమ్మతులు చేయాలని, కైకాల చెరువు, శ్రీపురం కాలనీ కి రోడ్లు, భూగర్భ డ్రైనేజి ఏర్పాటు చేయాలని, రాయల్ నగర్ లో పారిశుధ్య భద్రత చర్యలు చేపట్టాలని, నీటి కనెక్షన్ లేకున్నా పన్ను వస్తోంది పరిష్కరించాలని, తిమ్మినాయుడుపాలెం, బృందావన్ కాలని లో డ్రైనేజీ కనెక్షన్లు ఇప్పించాలని, మ్యాన్ హోల్ తొలగించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, జూపార్కు రోడ్డులో తన షాపు తొలగించారు నాకు గుండె జబ్బు ఉంది ఎక్కడైనా బండి పెట్టుకుని జీవించేందుకు మార్గం చూపాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, అన్నారావు కూడలి, సంజీవయ్య నగర్ వద్ద భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేపట్టాలని, తుడా అపార్ట్మెంట్ నందు కామన్ ఏరియా ఆక్రమించారు పరిష్కరించాలని, అమ్మ ఒడి నగదు జమ కాలేదు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఉన్నారు.



# ఏబీవీపీ నంద్యాల జిల్లా కన్వీనర్ గా లక్ష్మీ నరసింహా నియామకం



**నంద్యాల ప్రతినిధి. జూన్ 15 . (నంది పత్రిక ):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతంలో ప్రాంత శిక్షణ తరగతులు ఘనంగా జరిగాయి.ఆంధ్రప్రదేశ్ ప్రాంత శిక్షణా తరగతుల్లో ఏబీవీపీ నంద్యాల భాగ్ కన్వీనర్ గా ఉన్నటువంటి లక్ష్మీనరసింహను, నంద్యాల జిల్లా కన్వీనర్ గా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నూజిల్ల శ్రీనివాసులు ప్రకటించడం జరిగింది. దీనికి లక్ష్మీనరసింహ స్పందిస్తూ, నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అధ్యక్షులుకి, ఏబీవీపీ రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.

## టీఎంసీ రెబల్స్‌కు మొదట 'నో' చెప్పి.. మాటమార్చిన ఎన్‌సీపీఐ నేత

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీల విలీనం విషయంలో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ) నేత శంతను దే తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. తొలుత ఈ విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన, తాజాగా 20 మంది టీఎంసీ రెబెల్ ఎంపీలను తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో టీఎంసీలో నెలకొన్న అంతర్గత సంక్షోభం మరో మలుపు తిరిగింది.

కాకోలి ఘోష్ దస్తీదార్ నేతృత్వంలోని 20 మంది ఎంపీలు, తమను ఎన్సీపీఐలో విలీనం చేయాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఇప్పటికే నోటీసు అందజేశారు. చట్టసభల్లో తమకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించాలని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని వారు స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి మినహాయింపు పొందేందుకు, పార్టీలోని మూడింట రెండొంతుల మంది సభ్యులు వేరే పార్టీలో విలీనం కావొచ్చన్న నిబంధనను వారు ఈ సందర్భంగా వినియోగించుకోవాలని భావిస్తున్నారు.

# స్వచ్ఛ తిరుపతిలో భాగస్వాములు అవ్వండి.

## కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 15 నంది పత్రిక** స్వచ్ఛ తిరుపతి లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని కొర్లగుంట, సంజయ్ గాంధీ కాలనీ, వివేకానంద కూడలి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. కాలువల్లో, రోడ్ల పక్కన, కూడళ్ళలో చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటిస్తోందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయం చేసుకుని స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇచ్చి నగర పరిశుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ఆర్ఎంపీ క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: వైద్యాధికారి హెచ్చరిక



**పోరుమామిళ్ల జూన్ 15: (నంది పత్రిక ):** పోరుమామిళ్ల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు మరియు ఆర్ఎంపీ క్లినిక్‌లను పోరుమామిళ్ల వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎంపీలు తమ పేర్ల ముందు "డాక్టర్" అనే పదాన్ని ఉపయోగించరాదని స్పష్టం చేశారు. అలాగే ఆర్ఎంపీలు సెలైన్ బాటిల్స్ ఎక్కించడం, ఇంజెక్షన్లు ఇవ్వడం వంటి వైద్య సేవలు అందించరాదని, కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు, వైద్య మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. అనుమతులకు మించి వైద్య సేవలు అందించడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ రఘురాములు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ కి పదిమంది విద్యార్థులు ఎంపిక



**మద్రిపాడు జూన్ 15నంది పత్రిక :** ట్రిపుల్ ఐటీ లలో ప్రవేశానికి మద్రిపాడు మండలం నుండి పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి తెలియజేశారు.నందవరం మోడల్ స్కూల్ చెందిన గోవర్ధన్ నూజివీడు క్యాంపస్ కు,వసిహ మరియు వసుధ ఇడుపులపాయ క్యాంపస్ కు,వాణి ఒంగోలు క్యాంపస్ కు,నందవరం ఉన్నత పాఠశాల కు చెందిన వైష్ణవి నూజివీడు క్యాంపస్ కు,కస్తూర్బా గాంధీ విద్యాలయం కు చెందిన మస్తానమ్మ,మహిత,మేరీ ఇడుపులపాయ క్యాంపస్ కు,హర్షిత,శ్రావణి ఒంగోలు క్యాంపస్ కు ఎంపికైనట్లు వారు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# మోడల్ స్కూల్స్ లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మద్రిపాడు జూన్ 15నంది పత్రిక :** నందవరం ఆదర్శ పాఠశాల నందు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు.ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని,6వ తరగతి నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రవేశ పరీక్ష ఆధారంగా నిర్వహించబడతాయనీ.ప్రవేశ పరీక్ష జూన్ 24వ తేదీన నిర్వహించబడుతుందనీ,27వ తేదీ విడుదలయ్యే మెరిట్ జాబితా ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామని వారు తెలియజేశారు.



# శ్రీ మద్దిలేటి స్వామి దేవాలయంలో టీటీడీ తరహాలో నిత్య అన్నదానం.



## డిప్యూటీ కమిషనర్ & శ్రీ మద్దులేటి స్వామి దేవ స్థానం కార్యనిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు..

**బేతంచర్ల జూన్ 13 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచర్ల మండలము ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం, శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల కోసం నిర్వహిస్తున్న, నిత్య అన్నదాన కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో, భక్తులకు నిత్య అన్నదానం అందించేందుకు నిత్య అన్న ప్రసాద వితరణ సేవలను ఆలయ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. టీటీడీలో భక్తుల పాలిట అక్షయ పాత్రగా మారిన నిత్యాన్నదాన పథకం,లక్షలాది మంది ఆకలి తీరుస్తున్న సంగతి తెలిసిందే.ఆ స్ఫూర్తితోనే శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ కమిటీ కూడా ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికి కుల,మత,ప్రాంత భేదం లేకుండా, ఉచితంగా అన్నప్రసాదం అందించాలన్నది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.దీని కోసం ఆలయ ప్రాంగణంలోనేప్రత్యేకవంటశాల, భోజనశాలను ఏర్పాటు చేశారు.ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు వేడివేడి అన్నము,పప్పు, కూరలు, పాయసంతో భోజనం వడ్డించనున్నారు.ఈ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు, దీనిని మరింత విస్తృతంగా కొన సాగించేందుకు దాతలు, భక్తుల సహకారం కోరుతున్నారు.

రెండు రకాల పథకాలు అందుబాటులో దాతల సౌలభ్యం కోసం, దేవస్థానం రెండు రకాల అన్నదాన పథకాలను ప్రవేశపెట్టింది.ఇందులో

(1).ఒక రోజు నిత్యాన్నదానం

– ఆదివారం నుండి గురువారం వరకు ఒక్క రోజుకు ₹10 వేలు రూపాయలు, – శుక్రవారం ఒక్క రోజుకు ₹25 వేలు రూపాయలు – శనివారం ఒక్క రోజుకు ₹50 వేలు రూపాయలు (2).ఒక ఏడాది నిత్యాన్నదానం: భక్తులు తమ పుట్టిన రోజు,పెళ్లిరోజు,పిల్లల పుట్టినరోజు లేదా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఒక రోజును ఎంచుకుని, ఏడాది పాటు ఆ రోజు అన్నదానం చేయవచ్చు. దీని ఖర్చు ₹1 లక్ష రూపాయలు గా నిర్ణయించారు. ఈ పథకం కింద 365 రోజులకు, 365 మంది దాతలను ఎంపిక చేసి,వారు కోరిన తేదీన అన్నదానం నిర్వహించ నున్నారు.ప్రతిరోజు నూట యాభై నుంచి 2వందలు మంది, శుక్రవారం మధ్యాహ్నం 5వందలు మంది, రాత్రి 12 వందల మంది, శనివారం 2 వేల మంది భోజనం చేస్తారు. నిత్యాన్న దానానికి విరాళం పంపించే వివరాలు విరాళాలు అందించ దలచినవారు కింది బ్యాంక్ వివరాలకు పంపించవచ్చు.

**బ్యాంక్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**

అకౌంట్ పేరు. ఎం /ఎస్.ఎక్స్ క్యూజీవ్ ఆఫీసర్ శ్రీ మద్దిలేటీ నరసింహస్వామి డే

– అకౌంట్ నెం.: 585210048035353

–ఐఎఫ్ ఎస్సి కోడ్: యబి ఐ ఎన్ ఓసిజి 7999

–ఈమెయిల్: మద్దిలేటిస్వామి 20 ఎ జి మెయిల్ కం,

మరిన్ని వివరాలకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి యం. రామాంజనేయులును 94414 25353 నంబర్‌లో సంప్రదించవచ్చు. సులభంగా విరాళం పంపించేందుకు క్యు ఆర్ కోడ్ కూడాఅందుబాటులోఉంచారు.“అన్నదానం మహాదానం“ అన్న సూక్తికి అనుగుణంగా శ్రీ మద్దిలేటి స్వామి ఆలయంలో ప్రారంభం కానున్న ఈ నిత్య అన్నదానం, ఈ ప్రాంతాన్ని మరో అన్నపూర్ణ క్షేత్రంగా మార్చనుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

## -గుర్తింపు లేకుండా నడుపుతున్న కార్పొరేట్ పాఠశాలలు సీజ్ చేయాలి




**నంద్యాల ప్రతినిధి. జూన్ 15 . (నంది పత్రిక ):**ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పిడిఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు.నంద్యాల పట్టణంలో ప్రజా ఫిర్యాదు పరిష్కారిక వేదికలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి కి పిడిఎస్యు నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు లక్షలాది రూపాయల ఫీజుల రూపంలో వసూలు చేస్తూ పుస్తకాలు మరియు దుస్తులు అని ప్రత్యేక ఫీజుల రుసుములను వసూలు చేస్తున్నారనిఅన్నారు.అంతేకాకుండా స్పెషల్ ఫీజు స్కూల్ డే ,అన్యువల్ డే అంటూ డబ్బే ధ్యేయంగా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆర్టీఈ చట్టాన్ని నంద్యాల జిల్లా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పిడిఎస్.యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్, నంద్యాల పట్టణ నాయకులు లక్ష్మీకాంత్ యుగంధర్ , సుధీర్, సుభాన్, నాయబ్,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## -పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా “పోలీస్ సంక్షేమ దివస్“ (గ్రీవెన్స్ డే)



**నంద్యాల క్రైమ్ . జూన్ 15 . (నంది పత్రిక ):**పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నంద్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షోరాణ్ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన “పోలీస్ సంక్షేమ దివస్“ (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది, హోంగార్డులు హాజరై, తమ వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను ఎస్పీకివిన్నవించుకున్నారు.సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించిన జిల్లా ఎస్పీ , వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యలపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి భరోసా కల్పించారు. అంతేకాకుండా, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులను ఎస్పీ అక్కడికక్కడే ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ “నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమయ్యే పోలీసు సిబ్బంది మానసిక ప్రశాంతత, వారి సంక్షేమం మాకు ముఖ్యం. ‘పోలీస్ వెల్ఫేర్ డే‘ ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకుని పరిష్కరిస్తున్నాం. విధుల్లో సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి సమస్యలను తొలగించడం ద్వారా, వారు ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేలా చేయడమే మా ప్రధాన లక్ష్యం.“ ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం ఎఫ్ఆర్ చెక్కుల పంపిణీ చేసిన... ఎమ్మెల్యే





## మండలంలోని వివిధ గ్రామాల బాధితులకు రూ 850,535 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ. బాధితులు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి... గిత్త.

**జూపాడుబంగ్లా జూన్ ::15 :( నంది పత్రిక ):** మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని అనారోగ్య బారినపడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి స్థానిక ఎమ్మెల్యే సిఫారసుతో మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయ సూర్య సోమవారం బాధితుల స్వగృహాలకు వెళ్లి అందజేశారు. పారుమంచాల గ్రామానికి చెందిన ఉమామహేశ్వరుడు అనే బాధితురాలికి రూ 442,034 ల చెక్కును అందజేశారు. తరిగోపుల గ్రామానికి చెందిన చాకలి నాగన్నకు రూ 345,142లు, మరియు సయ్యద్ నూరుల్లా రూ 38,193 ల మరియు కె. సుంకమ్మ కు రూ25,166 ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ వివిధ రోగాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. బాధితులు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందజేసిన నిధులను తమ ఆరోగ్యలకే ఖర్చు చేసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితుల ఇళ్లకు వెళ్లి స్వయంగా వారి బాధలను విని మన ప్రభుత్వం చేస్తున్న మేలును గురించి వివరించాలని చెప్పడంతోనే తాను బాధితుల స్వగృహాలకు వెళ్లి బాధితులను పరామర్శించి సీఎం మంజూరు చేసిన నిధులను అందజేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, పారుమంచాల వెంకటరామిరెడ్డి, పోతులపాడు మాజీ గ్రామ సర్పంచ్ రవికాంత్, జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, తర్తూరు దేవాదాయ కమిటీ చైర్మన్ మండడి నారాయణరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షురాలు ప్రసన్నారెడ్డి, లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, తర్తూరు రమణారెడ్డి, పగిడాల మండల కన్వీనర్ పలచాని మహేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్, ప్రభుత్వ అధికారులు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ , డిప్యూటీ తహసిల్దార్ ఎన్. నాగన్న, ఎంపీడీవో డి గోపికృష్ణ, ఏపిఎం అంబమ్మ, ఏపీఓ రేష్మ, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్ నందు సర్వేపల్లి కిడ్స్ పంపిణీ.



**నంది పత్రిక ఆత్మకూరు...** బాయ్స్ హై స్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి చొరవతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించే విధంగా చొరవ తీసుకుంటున్నారు విద్యార్థిని విద్యార్థుల తరఫున కమిటీ చైర్మన్ సిహెచ్ శివకుమార్ ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసుకున్నాము ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు దేవానంద్ విద్య కమిటీ చైర్మన్ సిహెచ్ శివకుమార్ మురళీకృష్ణ అబ్దుల్ కలాం మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



# వడ్డెర కుల వృత్తి వారికి పెన్షన్ సౌకర్యం కలుగించాలి

## -రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్

**నంద్యాల ప్రతినిధి. జూన్ 15 . (నంది పత్రిక ):**నంద్యాల పార్లమెంటు సభ్యురాలు లోక్సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పర్సన్ ఎంపీ బైరెడ్డి శబరి కి దివ్య నమస్కారములతో ఆంధ్రప్రదేశ్ నంద్యాల వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల గోపాలు శివకృష్ణ పలుకూరు నంద్యాల మధు వేణు నంద్యాల సురేష్ యాలూరు సుబ్బలచ్చమ్మ గోవిందపల్లి వెంకటలక్ష్మి జిల్లా నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు శుభ లచ్చమ్మ చర్ల సుబ్బరాయుడు నంద్యాల జిల్లా వడ్డెర సంఘం నాయకులు వల్లపు వెంకటసుబ్బయ్య నంద్యాల సంఘం నాయకులు తదితరులు కలిసి ఎంపీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.చల్లా వెంకటేష్ గోగుల గోపాల్ శివకృష్ణ పలుకూరు వీరు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించిన ప్రభుత్వానికి గెలుపొందిన అభ్యర్థులకు మా యొక్క హార్దిక శుభాకాంక్షలుతెలియజేస్తున్నాను.ఈ అఖండ విజయానికి వడ్డెర జాతి కూడా కృషిచేసినందున గౌరపడుతున్నాము ఎన్నికల ముందు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీ తీర్మానం మరియు ఇతర ఆశలను బైరెడ్డి శబరిని నంద్యాల జిల్లా సంఘం నాయకులు కలిసి ఐక్యమత్యంతో ఉండి మన సమస్యలను తెలపడం జరిగింది .రాళ్లు కొట్టి అందునీక పరిజ్ఞానం శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో మట్టి సిమెంటు ఇటికలు ఐరన్ ప్లాస్టిక్ వంటి వాటితో నిర్మాణాలు సాగుతూ వస్తున్నాయి.దీంతో వంశపారముగా కుల వృత్తిని జీవనోపాధిగా మార్చుకున్న వడ్డెర సమ్మెటలు మూలన పడడంతో దుస్థితి ఏర్పడింది కుల వృత్తి




మూలన పడడంతో క్యారెలీలలో కూలీలుగా వస్తాయి కూలీలుగా రూపతాపరచెందుతారు.పట్టణాలు నగరాలు వలస పోయి భవన నిర్మల కూలీలుగా ఇతరాంతర పనులు చేతులు వంటివి చేస్తున్నాము.కొండలను రోడ్లుగా మొలసి చేయగల వడ్డెర్ల చేతితో తవ్వకం పనులను వడ్డెర్లకు రిజర్వేషన్ 30శాతం కేటాయించడానికి వడ్డెర సంఘం వడ్డెర భవన నిర్మించేందుకు నంద్యాల జిల్లాలో 650 చదరపు గజాలు కేటాయించడానికి ప్రభుత్వం అంగరించాలని నిరుపేదలైన వడ్డెర్లకు ఇందులేని నిరుపేదలకు ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇల్లు కట్టించి వాళ్ళని బంజర భూములలో కుటుంబానికి 10 ఎకరాలు చొప్పున భూమి పంచివాలని కోరుకుంటున్నాము.50సంవత్సరాలు నిండిన వడ్డెర కుల వృత్తి వారికి పెన్షన్ సౌకర్యం కలుగించాలని,ఐదు

సంవత్సరాల అయినా కూడా వడ్డెర ఫెడరేషన్ కు సొసైటీలో ద్వారా 15 మంది గ్రూపుగా ఏర్పాటు చేసుకున్నా కూడా ఆన్లైన్ చేసుకున్నా కూడా రిజిస్ట్రేషన్ చేసినా కూడా ఫెడరేషన్ నుంచి 40 లక్షల కేటాయించాలని 20 లక్షలు సబ్సిడీ తీసివేయాలని కోరారు.

# కూటమి రెండేళ్ల పాలన నమ్మకం, అభివృద్ధికి నిదర్శనం





**డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం**

**పూచీకత్తు లేకుండా 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు**

**జిల్లా స్థాయి సభ, మహిళా మార్ట్ సందర్శనలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. సోమవారం కర్నూలు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కూటమి ప్రభుత్వ 'రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' జిల్లా స్థాయి సభలో ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేతృత్వంలో జరిగిన ఈ సభలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో పాటు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత రెండేళ్ల కూటమి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా సమీక్షించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు.

**'స్వయం' బ్రాండ్‌తో మహిళల ఆర్థిక ప్రగతి**

సభ అనంతరం కర్నూల్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో డ్వాక్రా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా మార్టులు, సూపర్ మార్కెట్లను కమ్మరి పార్వతమ్మ సందర్శించారు. మహిళలు సహజ పద్ధతిలో పండించిన వ్యవసాయ ఉత్పత్తులు, సేంద్రియ కూరగాయలు, పచ్చళ్లు, అప్పడాలు, మసాలా పొడులను ఆమె పరిశీలించి, వారిని అభినందించారు.

**ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ:** "పొదుపు సంఘాల మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా ఉత్పత్తులకు 'స్వయం' అనే ప్రత్యేక బ్రాండ్ పేరును ఖరారు చేసింది. ఈ మార్టుల ద్వారా మహిళలే యజమానులుగా, ఉద్యోగులుగా ఉంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారు. మహిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు వీలుగా బ్యాంకుల ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మహిళా సాధికారతకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది." ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల ప్రతినిధులు, కూటమి ప్రభుత్వ అధికార యంత్రాంగం, మూడు పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 15:** భూసారాన్ని పెంచడంలో రైతులు శ్రద్ధ వహించి భూతల్లిని రక్షించుకోవాలని నంద్యాల జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు బండి ఆత్మకూరు వ్యవసాయాధికారి పవన్ కుమార్ అన్నారు. సోమవారం సంత జూటూరు గ్రామంలో నిర్వహించిన పిఎండిఎస్ సోయం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రసాయనిక రహిత సేంద్రీయ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి పొందడమే కాకుండా నేలలో కర్బన శాతం సూక్ష్మపోషకాలు పెరుగుతాయని అన్నారు. సేంద్రియ ప్రకృతి వ్యవసాయ వరివేయడం నేలకు నత్రజని అందించడం, పిఎండిఎస్ ద్వారా పోషకాలు ఎక్కువగా ఉన్నందున పశువుల మేతగా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు మిశ్రమ పంటలు వేసుకోవాలని వరిసాగు చేసే పొలంలో జీలుగ, పిల్లి పెసర, ఉలవలు వంటి పచ్చి రొట్ట పంటలు, లేదా పీఎండిఎస్ ప్రీ మాన్సూన్ డ్రైసోయింగ్ వేసుకోవాలని రైతులకు తెలిపారు. బండి ఆత్మకూరు మండలం పూర్తిగా వరి పండించే ప్రాంతం కనుక, వారితోపాటు వరిగడ్డి రైస్ బ్రాన్ ఆయిల్, పశువుల మీదకు డిమాండు ఉన్నందున రైతులు సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థికంగా లబ్ధి పొందాలని రైతులకు సూచించారు. ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ త్వరలో విడుదల చేయనున్నారు కనుక రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఫార్మర్ ఐడి తప్పనిసరిగా పొందాలని కోరారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ ప్రాజెక్టు మేనేజరు శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సీతాఫలం, మునగ, నేరేడు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సునందన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కరీం భాష, మహేంద్ర, హుస్సేన్,శ్రీ కుమార్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



# రైతన్నను ముప్పుతిప్పలు పెడుతున్న ఎరువులు





**-ఎరువులకోసం అన్నదాతల పడిగాపులు**

**-దుకాణాల వద్ద గుంపులుగా ఎరువులకోసం కర్షకులు**

**-యాప్ ఎరువులు పొందేందుకు ఇబ్బందులు పడుతున్న వైనం**

**-ఆన్లైన్ కాకుండా ఆఫ్లైన్ ద్వారా ఎరువులు ఇవ్వాలని కోరుతున్న అన్నదాతలు**

**-నాగంపల్లి సోసైటీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత**

**కొత్తపల్లి - నంది పత్రిక :** వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే రైతన్నకు ఆది నుంచే కష్టాలు మొదలవుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మొదలైంది. దీంతో విత్తనాలు వేసుకొనేందుకు రైతన్నలు సమాయత్తం అవుతున్నారు. విత్తనం వేసే సమయంలో ఎరువులు కలిపి వేస్తారు. ఆ ఎరువులను పొందాలంటే రైతన్న ముప్పుతిప్పలు పడక తప్పడంలేదు. దుఖాణాల వద్ద ఎరువులకోసం అన్నదాతలు పడిగాపులు కాయాల్సి పరిస్థితి ఖరీఫ్ సీజన్ కు ముందుగానే తలెత్తడంపై ప్రభుత్వంఐ రైతన్నలు మండిపాటుకు గురి అవుతున్నారు. సోమవారం మండలానికి 124 టన్నుల డీఏపీ, యూరియా ఎరువులు మనగ్రోమోర్ సెంటరు, నాగంపల్లి సోసైటీ కార్యాలయానికి వాచ్చాయి. అయితే వాటిని తీసుకొనేందుకు రైతులు ఇబ్బందులుపడాల్సిన పరిస్థితి నెలకొంది. దుఖాణాల వద్ద ఉదయం నుంచే గుంపులుగా ఎరువులకోసం కర్షకులు పడిగాపులు కాశారు. ఆదిలోనే వ్యవసాయానికి ఇన్ని ఇబ్బందులు తలిత్తితే చివరివరకు ఏలా సాగుచేయాలో అన్న సందిగ్ధంలో అన్నదాతలు ఉన్నారు.

**యాప్ ద్వారా ఎరువులు పొందేందుకు ఇబ్బందులు...**

గతంలో రైతులు ఎరువులు పొందాలంటే పీఓఎస్ మిషన్ ద్వారా ఆధార్ కార్డు,పాస్బుక్కు ద్వారా వేలిముద్ర వేసిగాని, ఓటిపి ద్వారా గాని ఎరువులు పొందేవారు. అయితే ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువులు ఇవ్వాలని షరతులు పెట్టింది. దీంతో అధికారులతో పాటు రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఇందులో ఎరువులు పొందాలంటే ముందుగానే క్రాప్ బుకింగ్ చేసుకొని ఉండాలి, ఒకసారి యాప్లో ఓటీపీ ద్వారా, మరోసారి ఆధార్ కార్డు వెరిఫికేషన్ ఓటీపీ ద్వారా రెండుసార్లు ఓటీపీ చెపితేనే ఎరువులు పొందే దుస్థితి నెలకొందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరి దయనీయంగా మారింది కౌలుకార్డు ఉండి, క్రాప్ బుకింగ్ చేసుకొని ఉండాలి లేకపోతే పొలం కలిగి ఉన్న రైతు వచ్చి వేలిముద్ర వేయాల్సి పరిస్థితి నెలకొంది. యాప్ ద్వారా కాకుండా ఆధార్ కార్డు, పాస్ బుక్లతోఎరువుల రైతులకు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని రైతులు వాపోతున్నారు,

**నాగంపల్లి సోసైటీవద్ద ఉద్రిక్తత...**

ఎరువుల పంపిణీలో నాగంపల్లి సోసైటీ వద్ద కొంతమేర ఉద్రిక్తత నెలకొంది. సొసైటీ మండల కేంద్రంలో ఉంది కాబట్టీ మండల కేంద్రంలోని రైతులకు మాత్రమే ఎరువుల ఇవ్వాలని, వేరే గ్రామాల రైతులకు ఇవ్వకూడదంటూ సిబ్బందిపై అక్కడే ఉన్న గ్రామ రైతులు వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తుంది. కొద్దిసేపటికి పోలీసులు వచ్చి సర్ది చెప్పడంతో ఉద్రిక్తత సద్దుమనిగింది. ఏది ఏమైనా ప్రభుత్వం పునరాలోచించి యాప్ ద్వారా కాకుండా గత ఏడాది ఇచ్చిన ఆధార్ కార్డు, పాసబ్బుక్కుల ద్వారా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.





# బుడి బుడి అడుగులకు నూరేళ్లు నిండాయి

**-నీళ్ళ బకెట్ లో పడి బాలుడు మృతి**





**కొత్తపల్లి - నంది పత్రిక :** ఇప్పుడిప్పుడే బుడి బుడి అడుగులు వేస్తూ తన అల్లరితో అమ్మనాన్నాలకు ఆనందాన్ని పంచే ఆ చిన్నారి బాలుడి అడుగులకు నూరేళ్ళు నిండిన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని గోకవరం గ్రామపంచాయతీలోని మజారా గ్రామమైన ఎం.లింగాపురం గ్రామానికి చెందిన కదిరి ఆంజనేయులు, క్రిష్ణవేణిబాయిలకు ఓ కూతూరు, ఓ కొడుకు ఉన్నారు. తండ్రి ఆంజనేయులు హమాలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోసించేవాడు. కొడుకు సిద్ధార్థ నందన్కు ఏడాదిన్నర వయస్సు ఉంది. ఇప్పుడిప్పుడే మోకాల్లపై, బుడి బుడి అడుగులు వేస్తూ అందరికి ఆనందించే వాడు. అంతవరకు అంతా బాగుంది. సోమవారం తండ్రి ఉదయాన్నే హమాలి పనులకు వెల్లి బోజనం చేసేందుకు ఇంటికి వచ్చాడు. తల్లి క్రిష్ణవేణి బాయి తండ్రికి అన్నం పెడుతున్న క్రమంలో సిద్ధార్థ నందన్ ఇంట్లోనుంచి ఆడుకుంటూ బయటికి వెల్లాడు. అయితే అప్పటికే బయట తల్లి బట్టలు ఉతికేందుకు బకెట్లో నిండుగా నీళ్ళు పట్టిపెట్టి ఉంచింది. సిద్ధార్థ నందన్ ఆడుకుంటూ వెల్లి ప్రమాదవశాత్తు బకెట్లో పడిపోయాడు. తల్లి బయట ఆడుకుంటున్నాడులే అనుకున్నది. కొద్దిసేపటికి వచ్చి చూస్తే నీటిబకేట్లో బాలుడు పడిఉన్నాడు. హుటా హుటిన బయటికి తీసి చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు బాలుడు మార్గమధ్యంలోనే మృతిచెందినట్లు ధృవీకరించారు. బాలుడు మృతితో తల్లిదండ్రులు విలపించిన తీరు పలువురిని దిగ్భ్రాంతికి గురిచేసింది. అప్పటిదాకా వచ్చిరాని మాటలతో, చిన్ని చిన్ని అడుగులతో అందరిని నవ్వించిన బాలుడు మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రతో విలపించారు

## మండలానికి 124 మెట్రిక్ టన్నుల ఎరువుల పంపిణీ

**- మండల వ్యవసాయాధికారి అమిరున్నీసా బేగం**

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని రైతులకు 124 మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేశామని మండల వ్యవసాయాధికారి అమిరున్నీసా బేగం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మనగ్రోమోర్, నాగంపల్లి సోసైటీల నందు డీఏపీ, యూరియాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు రైతు సేవ కేంద్రాల, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, మన గ్రోమోర్ సెంటర్ల ద్వారా 124 మెట్రిక్ టన్నుల డీఏపీ, యూరియాను పంటల కోసం రైతులకు అందజేసామన్నారు. రైతులు ఎరువులు పొందాలంటే 1బి, ఆధార్, ఏపీఏఐఎంఎస్ నుంచి డీబీటీ యాప్ నందు వేలిముద్ర, ఓటీపీ వేయాలన్నారు. డీఏపీ రూ.1350, యూరియా రూ. 266.50 రేటు ప్రభుత్వం కేటాయించిందన్నారు. యూరియా పంపిణీలో రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు.



# ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఉద్యోగులు

బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 15: ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను నిర్వహించడంలో క్రింది స్థాయి సిబ్బంది ఒత్తిడులకు గురవుతూ ఉన్నారు. ఈ ఒత్తిడి కారణంగా అనారోగ్యాలకు గురవుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ కారణంగా సెలవు పెట్టి వెళ్ళిపోతున్న సంఘటనలు బండి ఆత్మకూరు మండలంలో చోటు చేసుకుంటున్నాయి. బండి ఆత్మకూరు డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం విధి నిర్వహణలో ఒత్తిడికి గురై ఈ నెల 11 నుండి నెల రోజులపాటు సెలవులో వెళ్లిపోయారు. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులకు తీరిక లేకుండా పోతూ ఉంది. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం, బుధవారం స్వచ్ఛ పథం, ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, శానిటేషన్ కార్యక్రమాల తోపాటు వివిధ సర్వేలలో, కార్యదర్శులు పాల్గొంటున్నారు. ప్రతి నెల వాటర్ టాక్స్ లు, ఇంటి పన్నులు వసూలు చేయాలని కార్యదర్శులకు టార్గెట్లు విధిస్తున్నట్లుగా తెలుస్తోంది. వీటికి తోడు ఈనెల ఏడవ తేదీ నుండి యోగాంధ్ర కార్యక్రమంలో కూడా పాలుపంచుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 21న ప్రపంచ యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని ఆదేశాల మేరకు కార్య దర్శిలు ఆ పనిలో కూడా మునిగితేలుతున్నారు. ప్రత్యేకించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే దరఖాస్తులు, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజల నుండి వచ్చే నోటీసులతో కార్యదర్శులు ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉన్నారు. పరిష్కార వేదికలో సమస్యలు పరిష్కారం కానీ నేపథ్యంలో, అధికారులపై సమాచారం చట్టం కింద నోటీసుల ప్రయోగం కార్యదర్శిలలో ఆందోళనను రేకెత్తిస్తూ ఉంది. అయితే చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించడంలో కొందరు కార్యదర్శులు విఫలమవుతూ ఉండటంతో, బాధిత ప్రజలు సమాచార చట్టాన్ని ప్రయోగిస్తున్నారు. ఈ విషయంలో పరిష్కార మార్గాలను ఆలోచించాల్సిన ఉన్నతాధికారులు మౌనం వహిస్తూ ఉండటంతో, కార్యదర్శులు సతమతమవుతూ ఉన్నారు. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం కింద వచ్చే నోటీసులకు అధికారులు సమాధానం ఇచ్చుకోలేక నలిగిపోతున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో కొందరు కార్యదర్శులు తప్పిదాలు చేస్తూ ఉండటంతో అర్జీదారులలో అసహనం వ్యక్తం అవుతూ ఉంది. ఈ నేపథ్యంలో అర్జీదారులు ఏకంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ ఉండటంతో, వారి చేత కార్యదర్శులు చివాట్లు తినే పరిస్తితులు కూడా నెలకొంటూ ఉన్నాయి. మండలంలో అధిక భాగం సిమెంట్ రోడ్లు అయితే వేశారు కానీ, వాటికి సంబంధించి డ్రైనేజీలు నిర్మించడంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు విఫలమయ్యారు. డ్రైనేజీలు లేని కారణంగా వర్షాకాలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉండటంతో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి సమస్యలతో సతమతమవుతున్నారు. దీనివల్ల ప్రజలు తమ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వీటికి సంబంధించి దరఖాస్తులను అధికంగా అందజేస్తున్నారు.సంత జుటూరులోని ఓ కాలనీలో నెలల తరబడి నుండి ఏర్పడిన సమస్య ను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతుంది. అధికారుల మధ్య ఏర్పడిన సమన్వయ లోపం కారణంగా సమస్య నెలల తరబడి నుండి పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈ సమస్యను పరిష్కరించడంలోనే ఒత్తిడికి గురైన డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం నెల రోజులపాటు సెలవు పై వెళ్లిపోవడం గమనార్హం.




మండల పరిషత్ కార్యాలయానికి ఇప్పటికే 18 కి పైగా సమాచారం చట్టం క్రింద అధికారులకు నోటీసులు అందాయి. మండలంలో వచ్చే సమస్యలను పరిష్కరించడంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రధాన పాత్ర వహించాల్సి ఉంటుంది. సెలవుపై వెళ్ళిపోయినా ఆయన స్థానంలో ఇన్చార్జి ఇఓ ఆర్డీగా బండి ఆత్మకూరు కార్యదర్శి అక్బర్ ను సోమవారం నాడు నియమించడం జరిగింది. ప్రస్తుతం కార్యదర్శి హోదాలో విధులు నిర్వహిస్తున్న అక్బర్ కు ఇన్చార్జి హోదాలో పనిచేయడం కష్టంగా మారే పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. కొన్ని గ్రామాలలో రాజకీయ ఒత్తిడిల కారణంగా కార్యదర్శులు పనిచేయలేని పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 15, నంది పత్రిక సీఎం సహాయక నిధి కింద సీఎం నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టీడీపీ సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ సోమవారం తమ కార్యాలయంలో బాధితులకు పంపిణీ చేశారు. ఆళ్లగడ్డ తాలూకాలోని బాధిత కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, సీనియర్ నాయకులు భార్గవ్ రామ్,సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆళ్లగడ్డ మండల కన్వీనర్ హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా దోపిడీ మాఫియాను అరికట్టాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.నాయక్

### ఆళ్లగడ్డ మండల కార్యదర్శి లతీఫ్




ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 15 నంది పత్రిక: ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల కమిటీ సమావేశంకు ముఖ్య అతిధిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.నాయక్ పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలలు ఫీజు నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి,ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలి,పాఠశాల ఆవరణలో పుస్తకాలు, యూనిఫార్ములు, ఇతర విద్యా సామగ్రి విక్రయాలను నిలిపివేయాలిని చట్టం ఉన్నా జిల్లా లోన్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు చట్టానికి వ్యతిరేకంగా విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థుల తల్లి తండ్రుల కష్టాలను కాసులుగా మారుస్తూ విద్యా వ్యాపార దోపిడీ మాఫియా చలామణి అవుతున్నా విద్యా శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యాహరిస్తున్నారు, తక్షణమే విద్యా శాఖ అధికారులు నిద్ర మేలుకొని పేద, బడుగు, బలహీన వర్గ విద్యార్థులకు విద్యను అందెల చూడాలని లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక్ష ఆందోళనలు,ముట్టడిలు నిర్వహిస్తామని వారు అన్నారు ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల కార్యదర్శి లతీఫ్ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్, హర్ష, రాజేష్, దస్తగిరి, మధు, హరి, పాల్గొన్నారు

## బేతంచెర్లలో కొన సాగుతున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం.

### స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ బేతంచెర్ల పై నిమగ్నమైన కమిషనర్.





బేతంచెర్ల జూన్ 15 ( నందిపత్రిక ). ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి సూచనల మేరకు, బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ డి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో బేతంచెర్ల లో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నాలుగు వారాల ప్రత్యేక పణాళికలో భాగంగా, మూడవ వారంలో "వ్యర్థాల వర్గీకరణ మరియు మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రత" కొత్త బస్టాండ్ ఆవరణంలో ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. హరి ప్రసాద్ గారు మాట్లాడుతూ, ప్రతిరోజూ వ్యర్థాలను తమ వద్ద చేరే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా తప్పనిసరిగా వేరు చేయాలని, తడి చెత్తను నగరపంచాయతి వాహనాలకు ఇవ్వకుండా తమ సొంత ప్రాంగణాల్లోనే శాస్త్రీయంగా ప్రాసెస్ చేసుకునేలా సొంత మెకానిజం ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న సింగిల్ యూజ్ (ఏకకాల వినియోగ) ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, నిబంధనల ప్రకారం వేరు చేసిన పొడి చెత్తను మాత్రమే ఇకపై మున్సిపల్ వాహనాలు సేకరిస్తాయని బస్టాండ్ ఆవరణంలో ఉన్నటువంటి షాపులు యజమానులకు స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్లు, ఫంక్షన్ హాళ్లు, కళ్యాణ మండపాలు, హోటళు ,, రెస్టారెంట్లు మరియు అపార్ట్‌మెంట్ల నిర్వాహకులు ఈ బాధ్యతను స్వీకరించి, ప్లాస్టిక్ రహిత పొడి వ్యర్థాలను మాత్రమే పురపాలక సిబ్బందికి అందించాలని,తడి చెత్తను వివిధ కంపోస్ట్ పద్ధతుల ద్వారా ప్రాసెస్ చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' సాధన కోసం శతవిధాలా కృషి చేస్తోందని, అందులో భాగంగానే బేతంచర్ల నగర పంచాయతీ ను పరిశుభ్ర నగరంగా మార్చేందుకు పౌరులంతా బాధ్యతగా చెత్త వర్గీకరణపై పూర్తి అవగాహన కలిగి ఉండి మున్సిపాలిటీకి సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నాయకులు శానిటరీ మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు మరియు ప్రజలు, వ్యాపారస్తులు చురుగ్గా పాల్గొన్నారు.

## బనగానపల్లెలో ఓటర్లుగా నకిలీ ఓటర్ల నమోదు

### తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే ఆపరేటర్లు

### ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



బనగానపల్లె జూన్ 15 నంది పత్రిక బనగానపల్లెలో ఓటర్లుగా నకిలీ ఓటర్లను నమోదు చేస్తున్నారని ఈ ప్రక్రియ అంతా బి ఎల్ ఓ ల ప్రమేయం లేకుండా ఆపరేటర్లైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేస్తున్నారని వారికి ఎటువంటి జీతభత్యాలు లేకున్నా ఇక్కడి తెలుగుదేశం పార్టీ నాయకులు వారిని నియమించారని బనగానపల్లె వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సోమవారము స్థానిక ఆర్డిఓ నరేంద్ర నాథ్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా బనగానపల్లెలో మంత్రి బంధువులు దొంగ ఓటర్ల నమోదుకు పాల్పడుతున్నారని ఎవరైనా ఓటరుగా నమోదు చేయించుకోవాలంటే ఫారం 6 అప్లికేషన్ సంబంధిత ఏ ఈ ఓ కు అందజేయాలని అయితే ఇక్కడ అటువంటి దరఖాస్తులు ఏమీ అందకుండానే వారి ఇష్టం వచ్చినట్లు వారికి అనుకూలమైనటువంటి వారి పేర్లను ఓటర్లుగా నమోదు చేస్తున్నారని ఆర్డిఓ తో అన్నారు. గతంలో ఈ విషయమై ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని అయితే అక్కడ నుండి ఎటువంటి సమాధానం లేదని ఇప్పటికైనా మీరు చర్యలు తీసుకొని ఓటర్లుగా నమోదు చేసిన వారి దరఖాస్తులను రిసిప్టను బయటపెట్టాలని కోరారు. లేనిపక్షంలో దొంగ ఓటర్లు నమోదుపై ధర్నాకు దిగుతామని ఆర్డిఓకు తో అన్నారు . స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.



## బస్ షెల్టర్ ను ప్రారంభించిన ఎంపీడీఓ



కోయిలకుంట్ల జూన్ 15నందిపత్రిక కోవెలకుంట్ల పట్టణం అంకాలమ్మ గుడివద్ద ప్రయాణికుల సౌకర్యార్థం గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన బస్సు షెల్టర్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరప్రసాద్ సోమవారము ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశముల మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం తో తాత్కాలిక బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పవన్ కుమార్ రెడ్డి గ్రామపంచాయతీ ఈవో ప్రకాష్ నాయుడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమంత్ నాయక్ ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సామూహిక మరుగుదొడ్డి స్థలములో నిర్మాణం ఆపాలి.



రుద్రవరం ప్రతినిధి జూన్ 15 (నంది పత్రిక): మండల కేంద్రం రుద్రవరం లోని రజక పేటకు చెందిన మహిళలు తమ కాలనీ సమీపం లోని బహిర్భూమికి వాడుకుంటున్న స్థలంలో హాస్పిటల్ నిర్మాణం చేపట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం రుద్రవరం మండల తహశీల్దార్ నాగవీణకు వారు వినతి పత్రం అందజేశారు.రజక పేటకు చెందిన మహిళలు సుదీర్ఘకాలంగా బహిర్భూమికి వెళ్లేందుకు వాడుకుంటున్న ఖాళీ స్థలాన్ని, హాస్పిటల్ నిర్మాణం కోసం అధికారులు ఎంపిక చేశారు. ఇప్పటికే ఆ స్థలాన్ని జేసీబీ సాయంతో చదును చేయడంతో, తమకు ఇబ్బందులు తప్పవని మహిళలు ఆందోళన చెందుతున్నారు. హాస్పిటల్ నిర్మాణాన్ని వ్యతిరేకించని గ్రామస్తులు, దానిని వేరొక అనువైన చోట నిర్మించాలని కోరుతున్నారు. బహిర్భూమికి వెళ్లే స్థలం ఆక్రమణకు గురైతే తమకు మరుగుదొడ్ల సమస్య తీవ్రమవుతుందని, కాబట్టి ఆ స్థలంలో తక్షణమే మరుగుదొడ్ల సముదాయాన్ని నిర్మించి తమకు సౌకర్యాలు కల్పించాలని తహశీల్దార్‌ను కోరారు.



## ఏపీ మోడల్ స్కూల్ వెలుగోడులో ప్రవేశాలకు అవకాశం.

### ఖాళీ సీట్ల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ.

వెలుగోడు, జూన్ 15 (నంది పత్రిక):వెలుగోడు పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ ప్రక్రియ ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నళిని తెలిపారు.పాఠశాలలో 7వ తరగతిలో ఒక సీటు, 8వ తరగతిలో ఒక సీటు, 9వ తరగతిలో ఒక సీటు ఖాళీగా ఉన్నాయి, అలాగే ఇంటర్మీడియట్ తరగతుల్లో ఉన్న ఖాళీలకు కూడా అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశం పొందేందుకు విద్యార్థులు జూన్ 20వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు జూన్ 24వ తేదీన ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశం పొందేందుకు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ నళిని తెలిపారు.

## ఫుడ్ బ్రాండ్లపై ఎఫ్ఎస్ఎస్ఏఐ కొరడా.. 'హెల్తీ', 'ఆర్గానిక్' పేర్లతో మోసమంటున్న సంస్థ

'ఆరోగ్యకరం', 'సేంద్రియం' వంటి ఆకర్షణీయమైన పేర్లతో వినియోగదారులను తప్పుదారి పట్టిస్తున్నాయన్న ఆరోపణలపై పలు ఆహార ఉత్పత్తుల కంపెనీలకు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నోటీసులు జారీ చేసింది. ఉత్పత్తుల లేబుళ్లు, బ్రాండ్ పేర్ల విషయంలో ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006ను ఉల్లంఘిస్తున్నారని ఈ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ చర్యకు సంబంధించిన వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ జూన్ 14న అధికారికంగా ప్రకటించింది.'హెల్తీ', 'జీరో మైదా', 'ఆర్గానిక్', 'వేగన్' వంటి పదాలను ఎలాంటి ఆధారాలు, అనుమతులు లేకుండా ఉపయోగిస్తున్నారని ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తించింది. సుమారు 15 సంస్థలు లేదా ఉత్పత్తులకు ఈ నోటీసులు అందాయి. హెల్తీ మాస్టర్, ఇమామీ హెల్తీ అండ్ టేస్టీ, ది హెల్తీ ఫ్యాక్టరీ వంటి బ్రాండ్ల పేర్లలో 'హెల్తీ' అనే పదం వాడటంపై సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసింది. అదేవిధంగా, టూ బ్రదర్స్ ఆర్గానిక్ ఫామ్స్, ఆర్గానిక్ విజ్డమ్ వంటి సంస్థలు అవసరమైన ధ్రువీకరణ లేకుండా 'ఆర్గానిక్' పదాన్ని వాడుతున్నాయని ఆరోపించింది. స్టోరియా జ్యూస్ దానిమ్మ రసంలో కేవలం 4 శాతం పండ్ల గుజ్జు మాత్రమే ఉన్నప్పటికీ, పూర్తి పండ్ల రసం అనే భ్రమ కల్పిస్తోందని పేర్కొంది. మరికొన్ని బ్రాండ్లు 'జీరో మైదా', 'ట్రూ విటమిన్', 'ప్లాంట్-బేస్డ్ వేగన్' వంటి గుర్తింపు లేని క్లెయిమ్స్‌తో వినియోగదారులను మోసం చేస్తున్నాయని ఎఫ్ఎస్ఎస్ఏఐ వివరించింది. ఈ నేపథ్యంలో, కంపెనీలన్నీ తమ లేబులింగ్, ప్రకటనల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించింది.

# ఏపీఎం సస్పెన్షన్.

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 15 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎం గా విధులు నిర్వహిస్తున్న అడ్డాకుల శ్రీనివాస్ ను సస్పెండ్ చేసినట్టు వెలుగు పిడి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.పిడి తెలిపినవివరాలమేరకు.వైఎస్సార్ నగర్ లో నివాసం ఉంటున్న శ్రీనివాస్ అదేప్రాంతానికి చెందిన 12 ఏళ్ల మైనర్ బాలికను లైగికంగా వేధించాడని గత నెల 7 వ తేదీన బాలిక తల్లిదండ్రులు పిర్యాదు చేశారు.పిర్యాదుమేరకు తాలుక పోలీసులు ఫాక్సో కేసు నమోదు చేసి దర్యాపు అనంతరం నిందితుడిని రిమాండ్ కు తరలించారు.అయితే శ్రీనివాస్ జైల్లో ఉన్న సమయంలో అతని భార్య మద్దమ్మ విషయం బయటపెట్టకుండా తన భర్త టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నట్టు మెడికల్ సర్టిఫికెట్ తీసుకొని సెలవు మంజూరు చేయాలని వెలుగు పిడి నీ కోరింది.మద్దమ్మ వినతి మేరకు శ్రీనివాస్ కు సెలవు మంజూరు చేశారు.కండిషన్ బెయిల్ మీద బయటికి వచ్చిన శ్రీనివాస్ ప్రతి బుధవారం తాలుకా పోలీస్ స్టేషన్ కు వెళ్ళడంతో వెలుగు అధికారులకు పోక్సో కేసు నమోదందని తెలుసుకున్నారు.ఈ క్రమంలో శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్టు పిడి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి పల్లకి సేవ

**బనగానపల్లె జూన్ 15నందిపత్రిక** యాగంటి దేవస్థానం నందు సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించారు . ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటో బైక్ ఢీకొని ఒకరికి గాయాలు.

**రుద్రవరం ప్రతినిధి జూన్ 15 (నంది పత్రిక):** మండలంలోని నరసాపురం తిప్పారెడ్డిపల్లి గ్రామాల మధ్య ఆటో బైకు ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు సోమవారంఆర్ నాగులవరం గ్రామానికి చెందిన పెద్ద మునిస్వామి బైకుపై నరసాపురం వైపు నుంచి వస్తుండగా రుద్రవరం వైపు నుంచి వస్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయన్నారు. ఈ ప్రమాదంలో పెద్ద మునిస్వామికి గాయాలు కావడంతో అతన్ని చికిత్స నిమిత్తం రుద్రవరం 108 వాహనం ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## పేలిన ఆర్టీసీ బస్సు టైర్ తప్పిన ప్రమాదం.



**రుద్రవరం ప్రతినిధి జూన్ 15 (నంది పత్రిక):** మండలంలోని చిన్నకంబలూరు మెట్ట సమీపంలో ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు టైర్ పేలడంతో బస్సు డ్రైవర్ చాకచక్యగా బస్సును ఆపడంతో ప్రమాదం తప్పింది. నంద్యాల ఆర్టీసీ డిపో నుంచి పల్లె వెలుగు బస్సు సిరివెళ్ల మీదుగారుద్రవరం వస్తుండగా చిన్న కంబలూరు మెట్టసమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సు ఆగిపోవడంతో మరో బస్సులో ప్రయాణికులు ఎక్కి గమ్యం చేరుకున్నారు.

# త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచ్

### సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశాం

### మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి, జూన్15. నంది పత్రిక:** గొడ్డలి పార్టీ నేత జగన్ కేవలం ఆస్తుల వ్యామోహంతో తన తోడబుట్టిన చెల్లెళ్లకు, తల్లికి ఘోర అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నాడు బాబాయ్‌ని చంపేసిన జగన్... నేడు ఆస్తుల కోసం తల్లి, చెల్లిని వేధిస్తున్నారని... రాబోయే రోజుల్లో వారిని కూడా చంపేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం నుండి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం వికాసం వైపు అడుగులు వేస్తోంది. 2004 నాటికి సొంత ఇళ్లు అమ్ముకునే స్థితిలో ఉన్న వైఎస్సార్ కుటుంబం, నేడు జగన్ మోహన్ రెడ్డి సంపాదించిన అక్రమాస్తుల కోసం కొట్టుకునే స్థాయికి చేరింది. సొంత తోడబుట్టిన చెల్లెళ్లే తమ అన్న తమకు అన్యాయం చేశాడని బహిరంగంగా చెబుతున్నారని అన్నారు.

**మైనారిటీ సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిన జగన్** గత ఐదేళ్ల జగన్ పాలనలో మైనార్టీల సంక్షేమం పూర్తిగా కుంటుపడింది. నంద్యాల, కర్నూలు, అదోని, గుంతకల్, కదిరి, హిందూపురంలో పీఎంజీవై పథకం ద్వారా నిర్మించిన మైనార్టీల వసతి గృహాల కోసం జగన్ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 270 కోట్లు ఖర్చు చేసింది. కడపలో రూ.23 కోట్లతో నిర్మించిన హజ్ భవన్, గుంటూరులో రూ.16 కోట్లతో నిర్మిస్తున్న క్రిస్టియన్ భవనాన్ని పూర్తి చేసేందుకు ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో జగన్‌కు చేతులు రాలేదని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ మైనారిటీ ల శ్రేయస్సుకు కట్టుబడి ఉంది. మైనార్టీల సంక్షేమం కోసం రూ. 5,000 కోట్లు కేటాయించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా హజ్ యాత్రికులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం. ప్రస్తుతానికి 1,630 మంది హజ్ యాత్రకు వెళ్లగా, 331 మందికి లక్ష చొప్పున నిధులు జమ చేశాం. గతంలో మిగిలిపోయిన 72 మందికి కూడా ఈ సాయం అందించాం. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనాలు అందిస్తున్నాం. తాలీం ఏ హునర్ పథకం ద్వారా వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో రూ.6 కోట్లు ఖర్చు చేసి 250 మంది మైనార్టీ విద్యార్థులను చదివిస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఆరుగురు పిల్లలున్నా అందరికీ ఇస్తున్నాం. జగన్ లాగా ఒక్కరికే ఇచ్చి మోసం చేయలేదు. దీనివల్ల మైనారిటీ బిడ్డలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ కార్యక్రమాలు చేస్తోంది. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైకాపా కార్యకర్తే. నంద్యాలలో అల్లర్లు సృష్టించాలని గొడ్డలి పార్టీ పన్నాగం పన్నింది. రాష్ట్రంలో అశాంతి రేపడమే జగన్ లక్ష్యం. వైసీపీ నిరసనలకు మనుషులు దొరకక గాడిదలు, గుర్రాలతో వినూత్న నాటకాలు ఆడుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా మేం నిరసనలు చేస్తుంటే అడ్డుకున్నారు, అణచివేశారు. కానీ నేడు చంద్రబాబు పాలనలో గొడ్డలి పార్టీ వారు ప్రశాంతంగా నిరసనలు తెలుపుకునే స్వేచ్ఛ కల్పించామన్నారు.

**కర్నూల్ లో హైకోర్టు బెంచ్** ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ రాబోతోందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. న్యాయవాదుల సంక్షేమానికి రూ. 93 కోట్లు, కోర్టుల అభివృద్ధికి రూ. 190 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోస్టుల భర్తీకి అనుమతులు ఇచ్చాం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశాం. ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని నిరంతరం స్మరించుకుంటున్నారు. జగన్ ఇచ్చిన హామీల్లో 85 శాతం హామీలకు ఎగనామం పెడితే... మేం 90 శాతం హామీలను అమలు చేసి చూపించాం. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నాం. గొడ్డలి పార్టీ విష ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన దేవస్థానాల భూముల వేలంపాటలు

### గత సంవత్సరం తో పోలిస్తే 81000 ఆదాయం



**రుద్రవరం ప్రతినిధి జూన్ 15 (నంది పత్రిక):** రుద్రవరంలో సోమవారం నిర్వహించిన దేవాలయ భూముల వేలంపాటలు ఆళ్లగడ్డ గ్రూపు దేవస్థానముల -1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాయి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఇన్స్పెక్టర్ కార్తీక్ సమక్షంలో ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి. ఈ వేలంపాటల ద్వారా ఆలయాలకు మొత్తం రూ.604000 ఆదాయం లభించింది. గత సంవత్సరం వచ్చిన రూ.5,23,000 తో పోలిస్తే ఈ ఏడాది రూ.81000 అదనంగా వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ వేలంపాటల్లో మొత్తం భూమి 36.79 ఎకరాలు ఉండగా, వాటిలో శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానం భూమి 25.19 ఎకరాలు, భాస్కర నందీశ్వర స్వామి దేవస్థానం భూమి 9.86 ఎకరాలు, దొర్వి నరసింహ స్వామి దేవస్థానం భూమి 1.74 ఎకరాలు గా ఉందని తెలిపారు. వేలంపాటల్లో టీడీపీ నాయకులు లింగం వెంకట రంగనాయకులు, అల్లడి చంద్రశేఖర్, ఏరువ కృష్ణమూర్తి, ఆలయాల కమిటి పెద్దలు, వేలంపాట దారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఏ ఎస్ఐ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టి భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈవో జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో వేలంపాటలు సజావుగా జరిగినట్లు తెలిపారు. ఈ ఆదాయం ఆలయాల అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు ఇవ్వాలి

- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి
- తప్పకుండా పరిశీలిస్తామని కలెక్టర్ హామీ
- జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు



**కర్నూలు, జూన్ 15. నంది పత్రిక:** ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వెంకట సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్ కలెక్టర్ ను కోరారు. జర్నలిస్టుల పిల్లలు 50 శాతం ఫీజు రాయితీ కోరుతూ.. సోమవారం కలెక్టర్ ఏ సిరి ని ఆమె ఛాంబర్ లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా మీడియా గుర్తింపు పొందినా.. అందులో పని చేసే జర్నలిస్టుల జీవితాలు మాత్రం అస్తవ్యస్థంగా ఉన్నాయన్నారు. ప్రధానంగా నిత్యం జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చేయడం, ప్రజల సమస్యలను అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లడం, సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిష్పాక్షికంగా ప్రజలకు తెలియజేయడం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారన్నారు. అయితే మీడియాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులలో అధిక శాతం మంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారే అన్నారు. సమాజం పట్ల ఉన్న బాధ్యత, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలనే తపనతో ఎంతోమంది ఈ వృత్తిని ఎంచుకుంటున్నారని, అయితే పత్రికలు, టీవీ ఛానళ్ల యాజమాన్యాలు ఇచ్చే చాలీ చాలని వేతనాలు కుటుంబ పోషణకు కూడా సరిపోని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో పిల్లలను కూడా చదివించుకోలేని దుస్థితి ఉందన్నారు. పేద పిల్లలకు ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసినా జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. చివరకు జర్నలిస్టుల పిల్లలకు మొత్తం ఫీజులో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని అడిగినా అనేక అడ్డంకులు పెట్టి తిరస్కరిస్తున్నారని, కొంత మంది కోర్టులను కూడా ఆశ్రయించి కొర్రి వేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అన్నివర్గాల ప్రజల కోసం నిష్పక్షపాతంగా పని చేస్తున్న జర్నలిస్టుల పట్ల వివక్ష తగదన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లల పట్ల ఉదాశీనతతో వ్యవహరిస్తున్నా.. కర్నూలు జిల్లా లో మాత్రం కొంత మంది ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు, అధికారులు శీతకన్ను ప్రదర్శించడం బాధాకరం అన్నారు. ఇక నుంచి ప్రతి ఏటా ఎలాంటి ఇబ్బంది లేకుండా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల విన్నపాన్ని అధికారులు, యాజమాన్యాలు మన్నించి అండగా నిలవాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఏ సిరి అధికారులు, యాజమాన్యాలతో మాట్లాడి 50 శాతం ఫీజు రాయితీ ఇప్పించేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, మంజు, జిల్లా సహాయ కార్యదర్శులు శివ, అవినాష్, ఉపాధ్యక్షుడు దస్తగిరి, కార్యవర్గ సభ్యులు మధు, నగర నాయకులు మల్లికార్జున, హరి కృష్ణ, రమేష్, వీడియో జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు స్నేహల్, సూరి, రమేష్ తదితరులు కలెక్టర్ ను కలసిన వారిలో ఉన్నారు.

## శివ నంది కోనేరు పనులను పరిశీలించిన ఏడి రఘురాం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 15 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలోని శివనంది ఆలయానికి సంబంధించిన కోనేరు పనులను గ్రౌండ్ వాటర్ ఎడి రఘురాం సోమవారం పరిశీలించారు. ఐదు రోజుల క్రితం కోనేరులో పూడికతీత పనులకు గాను భూమి పూజను నిర్వహించారు. మరమ్మతులకు గాను ప్రభుత్వం తొమ్మిదిన్నర లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. ఏడి రఘురాం తో పాటు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి, దోమ పిడి సూర్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ లీలావతి ఏపీ డి సాంబశివరావు, ఏపీవో డాక్టర్ వసుధా రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామ పెద్దలతో పాటు దేవస్థానం చైర్మన్ మద్దిగారి పుష్పరాజ్ తదితరులు హాజరయ్యారు. అంతకుముందు శివ నంది ఆలయంలో అధికారులు పూజలు నిర్వహించారు.

## ప్రపంచ ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీలో భారీగా ఉద్యోగాల కోత..!

ప్రపంచ ప్రఖ్యాత మీడియా సంస్థ బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) భారీ స్థాయిలో ఉద్యోగాల కోతకు సిద్ధమవుతోంది. వ్యయ నియంత్రణ ప్రణాళికలో భాగంగా, వచ్చే వారం తన వార్తా విభాగం నుంచి వందలాది మంది ఉద్యోగులను తొలగించనుంది. సంస్థవ్యాప్తంగా మొత్తం 2,000 మంది ఉద్యోగులను తొలగించాలని భావిస్తుండగా, అందులో ఇది మొదటి దశ కానుంది. ఈ మేరకు 'లైవ్ మింట్' ఓ కథనం వెలువరించింది. గత కొంతకాలంగా బీబీసీ తీవ్ర ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటోంది. లైసెన్స్ ఫీజు చెల్లించే వారి సంఖ్య తగ్గడం, ఫీజు చెల్లింపుల్లో ఎగవేతలు పెరగడం వంటి కారణాల వల్ల సంస్థ ఆదాయం గణనీయంగా పడిపోయింది. ఈ నేపథ్యంలో, రాబోయే రెండు మూడేళ్లలో 500 మిలియన్ పౌండ్లను ఆదా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా గత 15 ఏళ్లలో ఎన్నడూ లేనంతటి భారీ స్థాయి ఉద్యోగాల తొలగింపు ప్రక్రియను చేపట్టింది. బీబీసీ మొత్తం సిబ్బందిలో దాదాపు నాలుగో వంతు మంది వార్తా విభాగంలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వార్తా విభాగానికి కేటాయించే బడ్జెట్‌లో 15 శాతం వరకు కోత విధించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇటీవల గూగుల్ మాజీ ఎగ్జిక్యూటివ్ మాట్ బ్రిట్టిన్ బీబీసీ నూతన డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, యువతను ఆకట్టుకునేలా ఐప్లేయర్, యూట్యూబ్ వంటి డిజిటల్ సేవలపై మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని ఆయన ఇప్పటికే స్పష్టం చేశారు. మరోవైపు, బీబీసీకి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న టీవీ లైసెన్స్ ఫీజు వ్యవస్థపై యూకే ప్రభుత్వం సమీక్ష నిర్వహిస్తోంది. అయితే, ఈ ఉద్యోగాల తొలగింపు ప్రక్రియలో నాణ్యమైన జర్నలిజం దెబ్బతినకుండా చూడాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కాటసాని నాగార్జున రెడ్డి కి ఘన నివాళి



**బనగానపల్లె జూన్ 15 నంది పత్రిక** మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని నాగార్జున రెడ్డి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా సోమవారము ఆయన తల్లిదండ్రులు కాటసాని రామిరెడ్డి జయమ్మ నాగార్జున రెడ్డి ఘాటు వద్దకు చేరుకొని ఘనంగా ఆయనకు నివాళు లర్పించారు.

# రేపు టిక్కె మార్కెట్ యార్డులో "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" భారీ కార్యక్రమం

**జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి.**

**సంక్షేమ ఫలితాలను ప్రతిబింబించేలా స్టాళ్లు ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జూన్ 15(నంది పత్రిక):–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాల విజయవంత నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఈ నెల 17న టిక్కె మార్కెట్ యార్డులో "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో 5 వేల మంది పాల్గొననున్నారని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకొని జర్మన్ హ్యాంగర్ పందిళ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న స్టాళ్లు ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ప్రతిబింబించేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. మొత్తం 19 శాఖల స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, ఆర్టీసీ, డీఆర్‌డీఏ, వ్యవసాయం, మెప్మా, పశుసంవర్ధక శాఖ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, టూరిజం, ఆర్‌డబ్ల్యూఎస్, శానిటేషన్, పోలీసు శాఖ, మత్స్యశాఖ తదితర విభాగాలు తమ శాఖల విజయాలను ప్రజలకు వివరించేలా ప్రదర్శనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీపీఓ ఆధ్వర్యంలో పీ4 కాన్సెప్ట్‌కు సంబంధించిన ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సహకార శాఖ ఆధ్వర్యంలో పీఏసీఎస్‌ల ద్వారా పెట్రోల్ బంకులు, జనఔషధి కేంద్రాలు, బియ్యం విక్రయాలు, తేనె, బెల్లం ఉత్పత్తుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న విధానాన్ని ప్రదర్శించాలని సూచించారు. జలధార కార్యక్రమం కింద కాస్కేడ్ నంబర్–26 పరిధిలో నాలుగు చెరువులను అనుసంధానం చేస్తూ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు రాష్ట్రస్థాయిలో ప్రశంసలు పొందాయని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖలు 2024–25, 2025–26 ఆర్థిక సంవత్సరాల్లో ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేపట్టిన ముఖ్య కార్యక్రమాలు, ఖర్చులు, లబ్ధిదారుల వివరాలను వెంటనే సీపీఓ కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పల్లె పండుగ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, డొక్కా సీతమ్మ, సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర, పింఛన్లు, స్త్రీ శక్తి, డీఆర్‌డీఏ జీవనోపాధి కార్యక్రమాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సర్క్యులర్ ఎకానమీ ప్రాజెక్టులు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను సంక్షిప్తంగా నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.




# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

**రూ.4 కోట్ల విలువైన సహాయక పరికరాల పంపిణీ**

**ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూన్ 15(నంది పత్రిక):–** సమాజంలోని విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగులు స్వయం సమృద్ధితో జీవించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డులో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఏడీఐపీ పథకం కింద దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరితో కలిసి కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, బ్యాటరీ సైకిళు ,, వినికిడి యంత్రాలు, వాకింగ్ స్టిక్స్, వృద్ధులకు చేతికర్రలు తదితర సహాయక పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే సుమారు 5 వేల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి వివిధ సహాయక పరికరాల మంజూరుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి అర్హులైన ప్రతి ఒక్కరూ వాటి ప్రయోజనాలను పొందాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలు తమ పరిసరాల్లోని అర్హులకు చేరవేసి వారికి తోడ్పడాలని కోరారు. దివ్యాంగుల పెన్షన్ల పెంపు అంశంపై స్పందిస్తూ, 90 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగి పూర్తిగా ఇతరులపై ఆధారపడే వ్యక్తులకు ప్రత్యేక నిబంధనల మేరకు అధిక పెన్షన్ అందజేస్తున్నట్లు వివరించారు. అర్హుల వివరాలను వైద్య నిపుణులతో కూడిన మెడికల్ బోర్డు పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.16 కోట్ల నిధులు కేటాయించిందని, మరింత మంది లబ్ధిదారులకు మద్దతు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో 24,679 మంది దివ్యాంగులకు ప్రతి నెలా రూ.15.26 కోట్ల మేర పెన్షన్లు అందుతున్నాయని, అదనంగా డయాలసిస్ మరియు మంచానికే పరిమితమైన పక్షవాతం బాధితులకు ప్రత్యేకంగా రూ.1.53 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. దివ్యాంగులకు సామాజిక భద్రతతో పాటు రవాణా సౌకర్యాలను కూడా ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం తరహాలోనే దివ్యాంగ శక్తి కార్యక్రమం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలి. జిల్లాలో ఇప్పటివరకు 1.42 లక్షల మంది దివ్యాంగులు ఈ సేవలను వినియోగించుకుని రూ.58.64 లక్షల విలువైన ప్రయాణ సౌకర్యం పొందినట్లు వెల్లడించారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల మంజూరు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల కోసం స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డ్ కార్యాలయాల్లో మాత్రమే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని, సాధారణ వినతిపత్రాలు సమర్పించడం ద్వారా ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులను రెవెన్యూ అధికారులు, సంబంధిత విభాగాలు పరిశీలించిన అనంతరం తుది అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలింకో సంస్థ కీలక పాత్ర పోషించిందని కలెక్టర్ కొనియాడారు. గత మూడు వారాలుగా సంస్థకు చెందిన సిబ్బంది జిల్లాలోనే ఉండి లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా పరికరాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. అలింకో ద్వారా గుర్తించిన 1,847 మంది దివ్యాంగులకు దాదాపు రూ.4 కోట్ల విలువైన సహాయక పరికరాలను అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతులలో ఉన్న ఆత్మవిశ్వాసం, పట్టుదల సమాజానికి ఆదర్శమని, వారి ఎదుగుదలకు నిరంతరం కృషి చేస్తున్న తల్లిదండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తగిన స్థలం గుర్తించి త్వరలో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, స్థలాల కబ్జా, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని హామీ ఇచ్చారు. దివ్యాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నారాయణస్వామి, మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, ఉమ్మడి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాతిమా, ఆర్డిఓ విశ్వనాథ్ మున్సిపల్ కమిషనర్ శేషన్న, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి

**రిజిస్ట్రేషన్లు, శిక్షణలు, మ్యాపింగ్ ప్రక్రియలను తక్షణమే పూర్తి చేయాలి**

**జిల్లా స్థాయి యోగా పోటీల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**నంద్యాల బ్యూరో, జూన్ 15(నంది పత్రిక):–** జిల్లాలో యోగాంధ్ర – 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న అన్ని కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో యోగాంధ్ర కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగాంధ్ర యాప్‌లో పౌరుల నమోదు ప్రక్రియలో జిల్లా ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు చెందిన సుమారు 4 లక్షల మంది సభ్యులు, ఉపాధి హామీ పథకం కింద రెండున్నర లక్షల మంది ఉపాధి శ్రామికులు, 22 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఏడు వేల మంది ఉపాధ్యాయులు, అలాగే 4,500 మంది స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డు సిబ్బంది ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిని యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. ఒక దశలో రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానంలో ఉన్న జిల్లా ప్రస్తుతం 18వ స్థానానికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 17న యోగాంధ్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా అసోసియేషన్ సభ్యులు, జిల్లా అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 6.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొని యోగా సాధనపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిటిజన్ రిజిస్ట్రేషన్, మెనూ మ్యాపింగ్, యోగా పోటీల నిర్వహణ, ట్రైనర్–టు–సిటిజన్ మ్యాపింగ్, సిటిజన్ ట్రైనింగ్ అనే ఐదు కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు, వేదికలు యాప్‌లో నమోదు చేయడం, శిక్షణ పొందుతున్న పౌరుల వివరాలను అప్‌లోడ్ చేయడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మిడ్తూరు, జూపాడుబంగ్లా, ఆత్మకూరు, నందికొట్కూరు మండలాలు మెరుగైన పనితీరు కనబరిచాయని అభినందించారు. మరోవైపు నంద్యాల అర్బన్, బేతంచెర్ల అర్బన్, పగిడ్యాల, ప్యాపిలి, బనగానపల్లి ప్రాంతాల్లో అధిక శాతం పనులు పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా నంద్యాల అర్బన్ పరిధిలో లక్ష్యానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్లు జరగలేదని పేర్కొంటూ సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. సిటిజన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత సులభమని, ఆధార్ నంబర్, ఓటీపీ ధృవీకరణతో పాటు ప్రాథమిక వివరాలు నమోదు చేస్తే సరిపోతుందని కలెక్టర్ వివరించారు. అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో నిర్వహించిన యోగా పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతల కోసం జిల్లా స్థాయి పోటీలను మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు, పోటీదారులు ఉదయం 8.30 గంటలకల్లా వేదిక వద్దకు చేరుకునేలా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**జడ్పీ జనరల్ బాడీలో లేవనెత్తిన ప్రజా సమస్యలపై శాఖల వారీ సమీక్షలు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, జూన్ 15(నంది పత్రిక):–** ఉద్యోగ సంఘాలు, జడ్పీ జనరల్ బాడీ సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం, జడ్పీ జనరల్ బాడీ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 30 గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు ఉండగా, నంద్యాల జిల్లాలో 15 ఉద్యోగ సంఘాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు 126 సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఉద్యోగుల నుంచి ప్రధానంగా సెలవుల మంజూరు, ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల మంజూరులో జాప్యం, కారుణ్య నియామకాల ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లలో కోతలు, చిన్నచిన్న సెలవులకైనా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్న అంశాలను తన దృష్టికి తీసుకువచ్చారని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మిగిలిన అంశాలను సమావేశ మినిట్స్ రూపంలో రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 17 తర్వాత జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సమీక్ష చేపడతామని కలెక్టర్ తెలిపారు. జడ్పీ జనరల్ బాడీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యలపై శాఖల వారీ సమీక్షలు నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. దొర్నిపాడు మండల పరిధిలోని పాఠశాలలో ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ శిథిలావస్థకు చేరి విద్యార్థులకు ప్రమాదకరంగా మారిన విషయం, కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో పాఠశాల అప్‌గ్రేడ్ అయినప్పటికీ విద్యార్థులు చెట్ల కింద చదువుకుంటున్న పరిస్థితిని సంబంధిత అధికారులు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. బ్రాహ్మణకొట్కూరు ప్రాంతంలో తరచూ ఏర్పడుతున్న విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యను పరిష్కరించాలని ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో ఆర్టీఎస్ఎస్ పథకం అమలు, గడివేముల ప్రాంతంలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా, సోమాపురం గ్రామంలో ఇళ్లపైకి వాలుతున్న విద్యుత్ తీగలు, బీసీ వెల్ఫేర్ పాఠశాలలకు సోలార్ గీజర్ల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 167కే, 340సీ పనుల సందర్భంగా అనుమతులు లేకుండా మట్టి తరలింపు, పైప్‌లైన్ల ధ్వంసం, బ్రాహ్మణకొట్కూరు సమీపంలో రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే దారులు మూసుకుపోవడం వంటి సమస్యలకు పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరు కురుకుంద, బైరప్ప చెరువులకు సంబంధించిన నీటి విడుదల అంశాలపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలించాలన్నారు. అలాగే ఎస్సీ కమిషన్‌కు సంబంధించిన పెండింగ్ పిటిషన్లు, కొత్తగా వచ్చిన వినతులు సహా అన్ని అంశాలపై శాఖల వారీగా ప్రత్యేక సమీక్షలు నిర్వహించి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు.




## సీఎం కార్యాలయం నుంచి అందిన పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 15 నంది పత్రిక** ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా అందుతున్న ప్రజా ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్ నుండి సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లాకు అందిన పలు దరఖాస్తుల పరిష్కార స్థితిని స్వయంగా అర్జీదారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించిన వివరాలను తెలుసుకున్నారు. ఇందులో పరిష్కరించిన ఎనిమిది దరఖాస్తులకు సంబంధించి అర్జీదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా చరవాణి ద్వారా మాట్లాడి, సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులను సమస్య పరిష్కార స్వభావం, అధికారులు అందించిన సేవలు, తీసుకున్న చర్యలపై సంతృప్తి స్థాయి గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు చేపట్టిన చర్యలతో తమ సమస్యలు పరిష్కారమయ్యాయని, అందించిన సేవలపై సంతృప్తిగా ఉన్నామని ఫిర్యాదుదారులు కలెక్టర్‌కు తెలిపారు. సమీక్షించిన దరఖాస్తుల్లో విద్యుత్ సరఫరా సమస్యలు, భూ వివాదాలు, ఎఫ్–లైన్ పిటిషన్లు, మ్యుటేషన్ ప్రక్రియలకు సంబంధించిన అంశాలు మరియు ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ వినతులన్నీ ప్రధానంగా విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖల పరిధిలోకి వచ్చినవని, సంబంధిత అధికారుల సమన్వయంతో వాటిపై తక్షణ చర్యలు తీసుకుని పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిగణించి, నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కేవలం దరఖాస్తులను పరిష్కరించినట్లు నమోదు చేయడం కాకుండా, అర్జీదారులు నిజంగా సంతృప్తి చెందారా లేదా అనే విషయాన్ని కూడా అధికారులు నిర్ధారించుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం, సమన్వయం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యల వాస్తవ పరిస్థితులను పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# అర్జీదారులకు నాణ్యమైన ఎండార్స్మెంట్ అందించాలి

## పీజీఆర్ఎస్‌లో 408 ప్రజా దరఖాస్తుల స్వీకరణ

## ప్రజల సంతృప్తే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూన్ 15(నంది పత్రిక):–** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీకి నాణ్యమైన, స్పష్టమైన ఎండార్స్మెంట్ అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కార ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోందన్నారు. అర్జీ స్వీకరణ నుంచి ఎండార్స్మెంట్ జారీ చేసే వరకు ప్రజల సంతృప్తి స్థాయిని ఉన్నతాధికారులు ఫోన్ కాల్స్ ద్వారా తెలుసుకుంటున్నారని తెలిపారు. పాణ్యం తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించిన 19 ఫోన్ కాల్స్‌లో ప్రజలు వంద శాతం సంతృప్తి వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఎండార్స్మెంట్ అర్జీదారునికి సులభంగా అర్థమయ్యే స్పష్టమైన తెలుగు భాషలో ఉండాలని సూచించారు. అర్జీల పరిష్కారానికి ముందు సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, విచారణ నిర్వహించి, అనంతరం సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించడంతో పాటు, పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో వారు అనుసరించాల్సిన న్యాయపరమైన మార్గాలను కూడా వివరించాలని సూచించారు. సీఎంఓ కార్యాలయం నుంచి జిల్లాకు సంబంధించిన పలు అర్జీలను పరిశీలిస్తూ, ఫిర్యాదు స్వరూపం, దానికి అధికారులు ఇచ్చిన ఎండార్స్మెంట్ తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు అవగాహన కల్పించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచేందుకు అర్జీదారులతో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి కోసం ఐగాట్ కర్మయోగి వేదికలో అందుబాటులో ఉన్న కోర్సులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యాలయాల కార్యకలాపాలన్నీ ఈ–తపాల్ ద్వారానే పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిన ప్రభుత్వ పాఠశాల భవనాలు, హాస్టళ్లు, వైద్యశాలలను గుర్తించి, విద్యార్థులు మరియు ప్రజల భద్రత దృష్ట్యా వాటిని కూల్చివేసేందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 944 అర్జీలు పెండింగ్**

వన్ మంత్ – ఫోర్ విజిట్స్' కార్యక్రమంలో భాగంగా గత నెల నాలుగు వారాలపాటు ఆళ్లగడ్డలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మొత్తం 2,074 అర్జీలు స్వీకరించగా, వాటిలో 1,130 అర్జీలు పరిష్కారమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 944 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, అందులో రెవెన్యూ శాఖకు చెందిన 494, సర్వే సంబంధిత 177 అర్జీలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్ దరఖాస్తులను గురువారంలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 242 దరఖాస్తుల స్వీకరణ**

భూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్



ద్వారా క్షేత్రస్థాయిలో భూ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 242 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ మరియు గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 3, అడంగల్ సవరణలకు సంబంధించినవి 42, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22–ఎ భూములకు సంబంధించినవి 19, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 47, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 94, సర్వే మరియు రీ–సర్వేలకు సంబంధించినవి 34, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 3 దరఖాస్తులు ఉన్నాయని వివరించారు.

**పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన ముఖ్య అర్జీలు**

1)డోన్ మండలం చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన జెట్టి మధు, సర్వే నంబర్ 334/1లో తనకు ఉన్న మూడు ఎకరాల భూమికి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

2)రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన అక్కల వెంకటరమణ, సర్వే నంబర్ 187లో ఉన్న 2.15 సెంట్ల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాసుపుస్తకం మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.

# అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ పనులను వేగవంతం చేయాలి

## పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జూన్ 15(నంది పత్రిక):–** అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), జలధార – జల హారతి, అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, వయోజన విద్యాశాఖ డీడీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల ప్రాంగణాల్లో చేపట్టాల్సిన మొక్కల పెంపకం కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు మరింత చొరవ చూపి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కేవలం కొంతమంది అధికారుల బాధ్యతగా కాకుండా, అన్ని శాఖలు సమన్వయంతో అమలు చేయాలని సూచించారు. స్థలం లేకపోవడం, రాతినేలు, ప్రహరీ గోడల సమస్యలు వంటి కారణాలతో పనులను వాయిదా వేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించాలని, అవసరమైన అంచనాలు సిద్ధం చేసి పిట్టింగ్, మొక్కల నాటే కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాల వారీగా పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తామని, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి ఉన్నందున జిల్లాలో ఆదర్శప్రాయంగా అమలు చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో పనిచేస్తున్న 1,629 మంది బీఎల్ఓలకు ఎలాంటి ఇతర విధులు అప్పగించకుండా చూడాలని ఆదేశించారు. బీఎల్ఓలుగా పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులను ఎన్నికల విధులకు పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. జిల్లాలోని సుమారు 14 లక్షల మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను ఫొటోగ్రాఫ్‌లతో సహా డిజిటలైజేషన్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయని, సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్పటి వరకు ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి బదిలీలు ఉండవని పేర్కొన్నారు. ఉల్లాస్ 100 రోజుల కార్యక్రమాన్ని లక్ష్యాలకు అనుగుణంగా అమలు చేయాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. మ్యాపింగ్ పూర్తి కాని ప్రాంతాల్లో ఏపీఓలు, ఏపీఎంలు, ఇతర సిబ్బంది సహకారంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జలధార – జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో మొత్తం 2,103 పనులు మంజూరవగా, 1,044 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 1,059 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా బనగానపల్లి, పాణ్యం, ప్యాపిలి, డోన్, రుద్రవరం మండలాల్లో పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే ప్రతి మండలంలో చేపట్టిన ఉత్తమ జల సంరక్షణ కార్యక్రమాన్ని కేస్ స్టడీ లేదా సక్సెస్ స్టోరీ రూపంలో సిద్ధం చేసి అందించాలని వాటర్ రిసోర్స్ ఇంజనీర్లకు సూచించారు. ఇటీవల ముఖ్యమంత్రితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల జిల్లాలో అమలవుతున్న జలధార కార్యక్రమాన్ని అభినందించిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గత నవంబర్‌లో 3.5 మీటర్లుగా ఉన్న నీటిమట్టాన్ని ఈ ఏడాది నవంబర్ నాటికి కనీసం ఒక మీటరు మేర మెరుగుపరిచే లక్ష్యంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# కర్నూలు కూటమి విజయోత్సవ సభ విజయవంతం

## కర్నూలు టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షతన కర్నూలులో నిర్వహించిన కూటమి విజయోత్సవ సభ అత్యంత వైభవంగా, విజయవంతంగా జరిగింది. భారీ సంఖ్యలో తరలివచ్చిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభా ప్రాంగణాన్ని నింపివేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సభకు నీటిపారుదల శాఖ మంత్రి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అలాగే కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన దిశగా ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం కట్టుబాటుతో ముందుకు సాగుతోందని, రాష్ట్ర పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని, రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిలో కర్నూలు జిల్లా కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. సభలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమం మొత్తం పార్టీ శ్రేణుల ఉత్సాహం, క్రమశిక్షణ, ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ విజయోత్సవ సభను విజయవంతం చేసిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలందరికీ గుడిసె ఆది కృష్ణమ్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కూటమి పాలన ద్వారా అభివృద్ధి సాధ్యం

## జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామా నాయుడు



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం విజయోత్సవ సభ కర్నూలు నగరంలోని కర్నూలు కన్వెన్షన్ సెంటర్ (బైరెడ్డి ఫంక్షన్) నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించడం జరిగింది. సమావేశమునకు కర్నూలు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, జోన్ 5 టిడిపి ఇంచార్జి పెళ్ళకూరి శ్రీనివాస రెడ్డి ముఖ్యులుగా హాజరు కాగ కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, శాసనసభ్యులు కె.ఇ.శ్యాం కుమార్ (పత్తికొండ), గౌరు చరితా రెడ్డి (పాణ్యం) బొగ్గుల దస్తగిరి (కోడుమూరు), డాక్టర్ బి.వి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు), పార్థసారథి (ఆదోని), నియోజకవర్గం ఇంచార్జీలు మీనాక్షి నాయుడు (ఆదోని), రాఘవేంద్ర రెడ్డి (మంత్రాలయం), వైకుంటం జ్యోతి (ఆలూరు), జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, కర్నూలు మాజి ఎం.పి సంజీవ కుమార్, చైర్మన్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డి.విష్ణువర్ధన్ రెడ్డి, వై.నాగేశ్వర రావు యాదవ్, మాన్వి దేవేంద్రప్ప, తుగ్గలి నాగేంద్ర, కప్పట్రాల బొజ్జమ్మ, పార్వతమ్మ, మిన్నప్ప, విక్రం సింఘ్, కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు కొరకంచ రవికుమార్, నియోజకవర్గం పార్టీ పరిశీలకులు ఉమర్ ముఖ్యార్ (కర్నూలు), దలవాయి పోలన్న (పత్తిఒండ), బి.వెంకట నారాయణ (కోడుమూరు), మునిశెఖర్ రెడ్డి (ఎమ్మిగనూరు), కె.సి హరి (మంత్రాలయం), కేశవ రెడ్డి (ఆదోని), తలారి ఆది నారాయణ (ఆలూరు), డైరెక్టర్లు నంద్యాల నాగేంద్ర, ఎల్.వి.ప్రసాద్, మన్సూర్ అలి ఖాన్, షేక్ ముంతాజ్, సంజీవ లక్ష్మి, జేంస్, పోతురాజు రవికుమార్, కొంకటి లక్ష్మి నారాయణ, రామక్రిష్ణ, వెంకటరాముడు, బిజేపి జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ, జనసేన జిల్లా అధ్యక్షులు చింతా సురేష్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి రాజశేఖర రెడ్డి మొదలగు వారితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావడమైనది.

# సంగమేశ్వరంలో సోమవతి అమవాస్య పూజలు



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమేశ్వరాలయంలో సోమవారం ఆలయ పురోహితులు సోమవతి అమవాస్య పూజలు నిర్వహించారు. ఆలయం పూర్వపు ప్రధాన ద్వారం మెట్ల వద్ద ఉన్న బ్రహ్మసూత్ర లింగానికి సోమవతి అమావాస్య అధిక జేష్ఠ మాస ప్రదోషవేల ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం సంధ్యా సమయ హారతులు, మహామంగళహారతి వంటి విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

## ఓటు చోరీని అడ్డుకోవడమే బి.ఎల్.ఏల ప్రధాన బాధ్యత, ప్రతి బూత్ కాంగ్రెస్ కంచుకోట కావాలి : డీసీసీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** బి ఎల్ ఏ లు చేపట్టవలసిన విధి విధానాలు మరియు ఎస్ఐఆర్ పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కర్నూలు జిల్లా బిఎల్ఎ వన్ ల సమావేశమునకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్ పార్టీ కళ్లు, చెవులుగా పనిచేసే బి ఎల్ ఏ ల పాత్ర అత్యంత కీలకమని, బూత్ పరిధిలోని తుది ఓటర్ల జాబితాను పూర్తిగా స్టడీ చేయాలి. మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను ఫారం–7 ద్వారా తొలగింపుకు దరఖాస్తు చేయాలి, 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు, చిరునామా మారిన వారి పేర్లను ఫారం–6 ద్వారా చేర్పించాలి. డూప్లికేట్ ఎంట్రీలు ఉంటే వెంటనే అభ్యంతరం తెలపాలి. సార్ మరియు డోర్ టు డోర్ వెరిఫికేషన్ సమయంలో బి యల్ ఓ ఇంటింటికి వచ్చినప్పుడు బి యల్ ఏ –1 తప్పనిసరిగా వెంట ఉండాలి. బి యల్ ఓ సరిగ్గా ఫారం నింపుతున్నారా, ఎవరినీ విస్మరించడం లేదా అని పర్యవేక్షించాలి. ప్రతి ఇంటి నుంచి సేకరించిన సమాచారాన్ని బి యల్ ఏ రిజిస్టర్‌లో నమోదు చేయాలి. ఎన్నికల రోజు విధులు ఉదయం 6 గంటలకు బూత్‌కు చేరుకుని ఈవీఎం , వి వి పేట్ మాక్ పోల్ సరిగ్గా జరిగేలా చూడాలి. పోలింగ్ సమయంలో బూత్ లోపల కాంగ్రెస్ ఏజెంట్‌గా ఉండి, అనుమానాస్పద కార్యకలాపాలు జరిగితే వెంటనే రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయాలి. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎం సీలింగ్ ప్రక్రియలో పాల్గొని, సంతకం చేసి కాపీ తీసుకోవాలి. రోజువారీ రిపోర్టింగ్ తమ బూత్‌కు సంబంధించిన సమస్యలు, ఓటర్ల ఫిర్యాదులు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిరోజు మండల బి యల్ ఏ కోఆర్డినేటర్‌కు రిపోర్ట్ చేయాలి. వాట్సాప్ గ్రూప్ ద్వారా బూత్ స్థాయి సమాచారాన్ని వెంటనే పై స్థాయికి పంపాలి. డీసీసి సూచనలు బి యల్ ఏ –1లు తమ బాధ్యతను తేలికగా తీసుకోకూడదు. ఒక బూత్‌లో 50 ఓట్లు తేడా వచ్చినా ఫలితం మారిపోతుంది. అందుకే ప్రతి బి యల్ ఏ –1 తమ బూత్‌ను కంచుకోటలా కాపాడాలి. పార్టీ అన్ని బూత్‌లకు బి యల్ ఏ –1లకు ఐడీ కార్డులు, శిక్షణ మాన్యువల్ త్వరలో అందిస్తుందనీ క్రాంతి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, ఓబీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మంత్రాలయం గోవర్ధన్ రెడ్డి, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజుద్దీన్, మాజీ కార్యదర్శులు శేషయ్య, సుబ్రహ్మణ్యం, మాలిక్ భాష, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న స్వామి, అమనుల, పూల రామాంజనేయులు, బండి రాజు, రంగస్వామి, బి ఎల్ ఏ లు పాల్గొన్నారు.




# విద్యుత్ ఘాతంతో రైతు మృతి



**మహానంది జూన్ 15 (నంది పత్రిక):–** మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బోడెద్దుల శివుడు (50) అనే రైతు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందారు. సోమవారం రైతులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు..తిమ్మాపురం గ్రామ సమీపంలోని పంట పొలంకు వెళ్లగా ప్రమాదవశాత్తు తెగిపడిన విద్యుత్ తగిలి అపస్మారక స్థితికి వెళ్లారన్నారు. చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ

## మాజీ ఎమ్మెల్యే గంగుల నాని బేటి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 15 నంది పత్రిక** సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని కలిశారు. సోమవారం నాడు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని నివాసంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ కలిశారు .ఈ సందర్భంగా నారాయణ రాష్ట్ర రాజకీయాలు తదితర అంశాలపై మాజీ ఎమ్మెల్యే తో చర్చించారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఆళ్లగడ్డ రాజకీయ నాయకులతో తనకు సత్సంబంధాలు మంచి స్నేహ బంధాలు ఉన్నాయని నారాయణ తెలిపారు. నాటి రాజకీయాలకు నేటి రాజకీయాలకు చాలా మార్పులు వచ్చాయని అన్నారు.అలాగే తన మిత్రుడు స్వర్గీయ రామకృష్ణారెడ్డి మరణించడం బాధాకరమని మామిద్దరం ఒకే కాలేజీలో చదివామని తెలిపారు. ఈ ప్రాంతానికి వెళ్లేటప్పుడు కచ్చితంగా తన మిత్రుని కలిసి వెళ్లే వాడినని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# తెలంగాణకు అలర్ట్... జూన్ 19 నుంచి భారీ వర్షాలు

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖలతో పాటు జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేసింది. జూన్ 19 నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇవి వారం రోజుల పాటు కొనసాగవచ్చన్న వాతావరణ శాఖ సూచనల మేరకు ప్రభుత్వం ఈ ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# బాల బాలికలు క్రీడలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించాలి





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: బ్యూరో చీఫ్ జూన్ 15 నంది పత్రిక** సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ ) కార్యక్రమం అనంతరం క్రీడలలో అత్యంత ప్రతిభను కనపరిచి పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించి, పతకాలను అందించారు. శాప్ లీక్స్ -2026 మే 16 నుంచి 18వ తేదీ వరకు జరిగిన స్టేట్ లెవెల్ బాక్సింగ్ కాంపిటీషన్స్ కి పశ్చిమగోదావరి జిల్లా నుండి అండర్ 16 వయస్సు గల బాల బాలికల విభాగంలో బాలికలలో కే.శరణ్య పెనుమంట్ర జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న బాలిక 44 నుండి 46 కేజిల కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించింది. కె.గిరి వెంకట స్వామి వీర వాసరం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న బాలుర విభాగంలో 49 నుండి 52 కేజీల కేటగిరిలో రజిత పథకం సాధించగా జూన్ నెలలో 12 నుండి 14 వ తేదీ వరకు జరిగిన సబ్ జూనియర్ బాక్సింగ్ స్టేట్ లెవెల్ చాంపియన్షిప్ విజయనగరం విజ్జి స్టేడియం లో 67 నుండి 70 కేజీల విభాగంలో కె. రామ అంజలి విజయ దుర్గ వీర వాసరం హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న బాలికల విభాగంలో బంగారు పతకం సాధించింది. క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని, పశ్చిమగోదావరి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రశంసలు అందించి, వీరి చేతుల మీదుగా మెడల్స్ వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ, డిఎస్డివో ఎం.మోహన్ దాస్, డిపిఓ వై.దోసిరెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, బాక్సింగ్ సెక్రటరీ కే.చిరంజీవి, బాక్సింగ్ కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.






# శారీరక బధిర దివ్యంగులకు వినికిడి యంత్రములు చంక కర్రలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్: జూన్ 15, నంది పత్రిక.** సోమవారం పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అర్హత కలిగిన శారీరక, బధిర దివ్యాంగులకు, ఉచితముగా వినికిడి యంత్రములు, చంక కర్రలు (క్రచేస్) పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలో వినికిడిలోపముతో బాధపడుచున్న దివ్యాంగులు సీరం సత్యనారాయణ, తాడేపల్లిగూడెం, వీరవల్లి ఈశ్వరమ్మ, వీరవాసరం, వనము పైడితల్లి, నడుపల్లి, శ్రీచేకూరి ఆంజనేయులు, పెనుగొండ, అల్లం వెంకట రత్న, వీరవాసరం, గేదెల అప్పారావు, నర్సాపురం, బైరెడ్డి మహేష్, కటికల హరీష్ కుమార్, పిల్లి సత్యనారాయణ లకు వినికిడి యంత్రములు మరియు శారీరక వైకల్యముతో బాధ పడుచున్న దిగమర్తి శ్రీనివాస్, పెనుమదం గ్రామం వారికి చంకకర్రలు (క్రచేస్) జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా పంపిణీ గావించారు. పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ, ఉమ్మడి గోదావరి జిల్లాల విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, డిపిఓ వై.దోసి రెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే.సి హెచ్ అప్పారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్టీ వసూళ్లలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ప్రత్యేక చొరవచూపాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జోన్ 15 నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన వాణిజ్య పన్నుల వసూళ్ళలో చేపట్టవలసిన చర్యలపై సోమవారం వాణిజ్య పన్నుల శాఖతో పాటు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో జీఎస్టీ వసూళ్లను పెంచడం, పన్ను చెల్లింపుల పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కాంట్రాక్టర్ల ద్వారా చేపట్టే అభివృద్ధి పనుల్లో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి కాంట్రాక్టర్ ఒక పనికి అనుబంధంగా కొనుగోలు చేసే నిర్మాణ సామగ్రి, ఇతర వస్తువులపై జీఎస్టీ చెల్లింపులు జరుగుతున్నాయా లేదా అన్నది క్రమం తప్పకుండా పరిశీలించాలన్నారు. అవసరమైతే సంబంధిత శాఖలు పరస్పరం సమన్వయం చేసుకొని పన్ను ఎగవేతలను నివారించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, పరిశ్రమల శాఖ అధికారులు ఉద్యమ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ పొందుతున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక వేత్తల పన్ను చెల్లింపుల డేటాను సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. కొత్తగా ప్రారంభమయ్యే యూనిట్లు కూడా జీఎస్టీ చట్టాల ప్రకారం నమోదు చేసుకుని, సరైన విధంగా పన్నులు చెల్లించేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో ఆక్వా రంగం ముఖ్యమైన ఆదాయ వనరుగా ఉన్నందున, ఆక్వా ఉత్పత్తులకు అనుబంధంగా వినియోగించే ఫీడ్, మందులు, పరికరాలు వంటి వస్తువులపై కూడా జీఎస్టీ చెల్లింపులను ఖచ్చితంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ రంగంలో పన్ను అనుసరణ పెరగడం ద్వారా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. సమయానికి నిజాయితీగా పన్నులు చెల్లిస్తున్న ఉత్తమ పన్ను చెల్లింపుదారులను గుర్తించి వారికి ప్రశంసలు అందజేసే అందజేసే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఇతర వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం లభించి పన్ను చెల్లింపులపై సానుకూల దృక్పథం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కె.పి.శైలజ, తణుకు అసిస్టెంట్ కమిషనర్ కె.వి.శ్రీనివాసరావు, ఉప సహాయ కమిషనర్లు టి.కృష్ణ తాతాజీ, టి.నాగ ప్రసాద్, హౌసింగ్ పిడి జి. పిచ్చయ్య, పంచాయతీరాజ్ ఎస్.ఈ శ్రీనివాసరావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, డిపిఓ వై.దోసి రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీత బాయి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు...



# ఈనెల 15 నుండి 19 వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉంది

## జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరు, బ్యూరో చీఫ్ జూన్, 15 నంది పత్రిక** ఏలూరు జిల్లాలోని అన్ని మండలాలలో రానున్న 5 రోజులపాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు జిలాల్లోని అన్ని మండలాల్లో ఉష్ణోగ్రతలు 42 నుండి 45 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంటుందని, తీవ్రమైన ఎండలు... వేడిగాలులు వీచే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రద్దీ ప్రదేశాలలో మంచినీటి సౌకర్యం, శీతలీకరణ షెల్టర్లు, నీడ వంటి ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడిగాలులకు గురైన వారికి సత్వరమే చికిత్స అందించే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది సంబంధిత ఔషధాలను సిద్ధం చేసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.



# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి ప్రతి ఓటరు సహకరించాలి

## జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్: జూన్ 15, నంది పత్రిక.** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొనాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.భీమవరం పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని 138వ పోలింగ్ కేంద్రం బొక్కవారి పాలెంలో సోమవారం జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఓటర్ల నమోదు మరియు ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆ ఇంటిలో ఉన్న ఓటర్ల సంఖ్య, కొత్తగా నమోదు కావాల్సిన అర్హులైన ఓటర్లు ఎవరైనా ఉన్నారా, మరణించిన వారి పేర్లు జాబితాలో కొనసాగుతున్నాయా అనే అంశాలపై వివరాలు సేకరించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) సేకరిస్తున్న ఎన్మరేషన్ ఫారాలను, వారు నిర్వహిస్తున్న రికార్డులను, ఓటర్ల గుర్తింపు పత్రాలను జాయింట్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే 2002 ఓటర్ల జాబితా ఆధారంగా జరుగుతున్న మ్యాపింగ్ ప్రక్రియను కూడా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే బీఎల్ఓలు తమ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో నమోదు చేయడంతో పాటు, అర్హత లేని పేర్లను తొలగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో ఏవైనా సందేహాలు, సాంకేతిక సమస్యలు లేదా విధానపరమైన ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఎన్నికల నమోదు అధికారి సహకారంతో వాటిని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితా నాణ్యతను మెరుగుపరచడం ద్వారా ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరునికి ఆ హక్కు అందేలా ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేసి జిల్లాలో శుద్ధమైన, సమగ్ర ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ రాంబాబు, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, బూత్ లెవల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అమ్మ ఒడి అంగన్వాడి కేంద్రం బడిబాట నిర్వహణ.

**కేసముద్రం, జూన్ 15(నంది పత్రిక):** అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకునేలా 3 సంవత్సరాలు పైబడిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని కేసముద్రం మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ కనుకల సుభద్ర, 10వ వార్డు కౌన్సిలర్ మేకల శారదలు అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రంలో గల అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి అమ్మ ఒడి అంగన్వాడి కేంద్రం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వార్డు కౌన్సిలర్ లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం లభిస్తుందని, కోడిగుడ్డుతో పాటు లభించే ప్రతి పథకాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజనీ, వసంత, నిర్మల, ప్రభుత్వ ఉపాధ్యాయులు హరినాథ్, సురేందర్, భాస్కర్, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యం.





## పీజీఆర్ఎస్‌లో 222 రెవెన్యూ క్లినిక్‌లో 60 దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 15, నంది పత్రిక** ప్రజా వేదికలో వచ్చిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపి అర్జీదారులు సంతృప్తి చెందేలా ప్రతి ఒక్కరు పారదర్శకంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, డీపీఓ వై.దోసిరెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సిహెచ్ అప్పారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల నుండి స్వీకరించిన ప్రతి అర్జీని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ రోజు నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 222 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌లో 60 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఉండి మండలం, వాండ్రం గ్రామంకు చెందిన రైతులకు కాళ్ల మండలం, పెదమేరం గ్రామ రెవిన్యూ పరిధిలో 10 ఎకరాల 21 సెంట్లు భూమి ఉన్నదని, దీని చుట్టుప్రక్కల వ్యవసాయ భూమి ఉన్నదని, ఇక్కడ వ్యవసాయ పంటలు సరిగా పండనందున ఆక్వాకల్చర్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుతూ దరఖాస్తు చేసుకొని ఉన్నారు. మొగల్తూరు మండలం, పేరుపాలెం కు చెందిన జి.పురుషోత్తం అనే వ్యక్తి తనకు సుమారు 1 ఎకరం 75 సెంట్లు భూమి ఉన్నదని, సరిహద్దుదారుడు అయిన గోపు ఉదయ శ్రీనివాస్ అనే వ్యక్తి తమ స్థలాన్ని ఆక్రమించినారని, భూమిని రీ సర్వే చేసి హద్దులు వేయుటకు అనుమతించవలసినదిగా కోరుతూ దరఖాస్తు చేసుకొని ఉన్నారు. అత్తిలి కి చెందిన వి.నాగరాజు అనే వ్యక్తి తమ ఇంటి వద్ద ఉన్న రహదారిలో కొందరు సెప్టిక్ ట్యాంక్ త్రవి రహదారికి ఆటంకం కలిగిస్తున్నారని, సెప్టిక్ ట్యాంకు ద్వారా దుర్వాసన వస్తున్నదని సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుతూ దరఖాస్తు. గణపవరం మండలం, జల్లి కొమ్మర గ్రామానికి చెందిన బి. పద్మావతి కి రీ సర్వే నెంబర్ 107/2 లో 0.54 సెంట్ల జిరాయితీ పల్లం వ్యవసాయ భూమి ఉన్నదని, తాను ఆస్తిని ఎవ్వ రికి తనకా, దానవిక్రియాలు చేసి ఉండలేదని, అయినప్పటికీ తన భూమికి హద్దులు నిర్ణయించమని ఎమ్మార్వో వారిని కోరగా వారు ఆస్తి కోర్టులో ఉన్నదని, హద్దులు నిర్ణయించడం వీలుపడదని తెలియజేసినారు సమస్యను పరిష్కరించవలసిన గా కోరుతూ దరఖాస్తు వీరవాసరం గ్రామానికి చెందిన మహమ్మద్ షమ్మీ బేగం తన భర్త చనిపోయి ఒంటరిగా జీవిస్తున్నారని తనకు ఎటువంటి జీవనాధారం లేనందున తనకు జీవనోపాధి కల్పించవలసినదిగా కోరుతూ దరఖాస్తు చేసుకుని ఉన్నారు. పెంటపాడు మండలం, బి.కొండేపూడి గ్రామానికి చెందిన పి వీరయ్య అనే వ్యక్తి తన ఇంటి సమీపంలో పి ఏసు అనే వ్యక్తి అనధికారికంగా పెట్రోల్ విక్రయిస్తున్నారని దీనిని అరికట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ దరఖాస్తు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం ఉండాలి

## ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌ను నిరంతరం పర్యవేక్షించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 15 నంది పత్రిక** ప్రజల నుంచి ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులు, వినతులు, అభ్యర్థనలను వేగవంతంగా, పారదర్శకంగా మరియు నాణ్యమైన రీతిలో పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లతో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి రెవెన్యూ అంశాలు, ప్రజా వినతుల పరిష్కారం మరియు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐ.వి.ఆర్.ఎస్) ఫీడ్‌బ్యాక్ విధానాల అమలుపై గూగుల్ మీట్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయించి సమర్పించే ప్రతి అర్జీ వెనుక ఒక సమస్య, అవసరం లేదా న్యాయమైన అభ్యర్థన ఉంటుందని, వాటిని సానుభూతితో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించిన ఆయన, 21 కేసులకు సంబంధించి వన్-బి (1-బీ) పట్టాదారు పాస్‌బుక్ నమోదులు, పంపిణీ ఎందుకు పూర్తి కాలేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అటువంటి పెండింగ్ కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ రెవెన్యూ సహాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు ఎదురయ్యే రెవెన్యూ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఒక వ్యక్తి సమస్య పరిష్కారమైన అనంతరం అర్జీదారులకు వెళ్లే ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ద్వారా అందుతున్న ఫీడ్‌బ్యాక్‌ను నిరంతరం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని లేదా అందించిన సేవలపై అసంతృప్తి వ్యక్తమైతే, సంబంధిత వినతిని వెంటనే రీ-ఓపెన్ చేసి పునఃసమీక్ష చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అధికారి ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో ఐ.వి.ఆర్.ఎస్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని, ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. ప్రతి స్థాయిలో అధికారులు జవాబుదారీతనంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించి ప్రజలకు సత్వర సేవలు అందించే దిశగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రజలతో మమేకం, పాలనా విజయాల సమీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 15 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజలతో మమేకం పాలనా విజయాల సమీక్ష" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి కార్యక్రమ నిర్వహణపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జూన్ 19, 2026న భీమవరం సమీపంలోని పెదఅమిరం రాధాకృష్ణ కన్వెన్షన్‌లో నిర్వహించనున్న కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో అత్యంత వైభవంగా నిర్వహించాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి ఆహ్వానించి, ప్రభుత్వ సేవలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ఉపాధి, మహిళా సాధికారత తదితర రంగాలలో సాధించిన విజయాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్, శాఖల వారీగా అభివృద్ధి ప్రదర్శనలు, సమాచార స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లాలోని శాసనసభ్యులు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రెండేళ్లు, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం పన్నెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సేవల రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 19న నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 24 ప్రత్యేక అంశాల ఆధారంగా థీమ్ ఆధారిత కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రతి అంశం జిల్లా అవసరాలు, స్థానిక విజయగాథలు మరియు లబ్ధిదారుల అనుభవాలకు అనుసంధానించబడుతుందని చెప్పారు. జిల్లాలో అమలు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రభావాన్ని ప్రత్యక్షంగా ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమ రూపకల్పన జరుగుతోందన్నారు. జిల్లాలో నిర్వహించే సమావేశానికి సుమారు 5,000 మంది ప్రజలు, లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, యువత, మహిళలు, వివిధ వర్గాల ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రజలతో ప్రభుత్వానికి ప్రత్యక్ష అనుసంధానం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి రవాణా, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, భద్రత, వైద్య సదుపాయాలు, వేదిక నిర్వహణ, లబ్ధిదారుల సమీకరణ తదితర అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఎమ్ ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ నాగేంద్రప్రసాద్, బియ్యం అండ్ హెచ్ ఓ గీతా బాయ్, జిల్లా హౌసింగ్ అధికారి జి పిచ్చయ్య, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి డి.శ్రీనివాసరావు, డీఎస్ఓ ఎన్ సరోజ, జిల్లా మెప్మా అధికారి హెప్సిబా, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రొయ్యల ఫీడ్ ధరల పర్యవేక్షణకు శాశ్వత రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు

### - ఆక్వా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కీలక నిర్ణయం : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి బ్యూరో చీఫ్, జూన్ 15: నంది పత్రిక** రాష్ట్రంలోని ఆక్వా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలను శాస్త్రీయంగా అంచనా వేయడం, పర్యవేక్షించడం, పారదర్శకమైన ఫీడ్ ధరల నిర్ణయానికి శాశ్వత రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ శ్రింప్ ఫీడ్ ఇన్‌గ్రిడియెంట్స్ ప్రైస్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి తెలిపారు. ఆక్వా రంగంలో ఫీడ్ ధరల నియంత్రణ, పారదర్శకత, నాణ్యత ప్రమాణాల పరిరక్షణ లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుందన్నారు. ఈ కమిటీలో మెరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంపీఈ డీఏ) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్‌వాటర్ ఆక్వాకల్చర్( సీఐ బి ఏ), ఫిషరీస్ యూనివర్సిటీ, ఆక్వా ఫీడ్ తయారీదారుల ప్రతినిధులు, ఆక్వా రైతుల సంఘాల ప్రతినిధులు, ఏపీఎస్ఏడీఏ సభ్యులు, ఫీడ్ డీలర్ల సంఘాల ప్రతినిధులు, ఫిషరీస్ శాఖ సాంకేతిక నిపుణులు, ఆర్టీజీఎస్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా ముగ్గురు ఆక్వా రైతుల ప్రతినిధులు, ఇద్దరు ఏపీఎస్ఏడీఏ డైరెక్టర్లను మత్స్యశాఖ కమిషనర్ నామినేట్ చేయనున్నారని చెప్పారు. ప్రభుత్వ విధానపరమైన మార్గదర్శకత్వం, సమన్వయం మరింత సమర్థవంతంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కో-వైస్ చైర్మన్‌ను సభ్యునిగా చేర్చే ప్రతిపాదనను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. కాకినాడ రాష్ట్ర మత్స్య సాంకేతిక విద్యా సంస్థ ఎస్ ఐ ఎఫ్ టి ప్రిన్సిపాల్ కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని వివరించారు. రొయ్యల ఫీడ్ ధరలను ప్రభావితం చేసే ముడి పదార్థాల వ్యయం, తయారీ ఖర్చులు, రవాణా వ్యయాలు, మార్కెట్ పరిస్థితులు, నాణ్యత ప్రమాణాలు తదితర అంశాలను కమిటీ నిరంతరం సమీక్షిస్తుందని మంత్రి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఫిష్‌మీల్, సోయాబీన్ తదితర ఫీడ్ పదార్థాల ధరలు, దిగుమతి, ఎగుమతి పరిస్థితులను పర్యవేక్షిస్తూ రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఫీడ్ తయారీదారులు, ఆక్వా రైతులు, డీలర్లు, ఇతర భాగస్వాముల అభిప్రాయాలను సేకరించి, సాంకేతిక నిపుణులు, పరిశోధనా సంస్థల సహకారంతో పారదర్శకమైన ధరల నిర్ణయ విధానాలను రూపొందించడం ద్వారా ఆక్వా రైతులకు మేలు చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. డిజిటల్ యాప్ ఆధారంగా ఫీడ్ ధరల సమీక్ష, ఫీడ్ నాణ్యత ప్రమాణాల పరిరక్షణ, ఐఓటీ సాంకేతికత వినియోగం, ఫీడ్ పొదుపు చర్యలు, ప్రత్యామ్నాయ ఫీడ్ పదార్థాలపై పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ కమిటీ తోడ్పాటునందిస్తుందని తెలిపారు. ఆక్వా రైతుల ఉత్పత్తి వ్యయాలను తగ్గించడం, ఫీడ్ ధరల విషయంలో పారదర్శకత తీసుకురావడం, ఆక్వా రంగాన్ని మరింత లాభదాయకంగా తీర్చిదిద్దడం కోసం ఈ శాశ్వత రాష్ట్రస్థాయి కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# మహిళా శక్తి భవనాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్

**కేసముద్రం, జూన్ 15(నంది పత్రిక):** కేసముద్రం మండలం లోని మహమూద్ పట్నం గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణానికి సోమవారం మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహమూద్ పట్నం గ్రామంలో మహిళా శక్తి కార్యాలయంను స్వయం సహాయక సంఘాల మహిళలు సమావేశాలు ఏర్పాటు చేసుకొని శిక్షణ కార్యక్రమాల ద్వారా మహిళా శక్తి భవనాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి భవనానికి రూ.10 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుందని, సెర్ఫ్ మహిళా శక్తి భవనాలు మంజూరు చేసి వారి సమస్యలు పరిష్కరించుకోవడంలో కార్యాలయాలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమూద్ పట్నం గ్రామ సర్పంచ్ కట్ల ఎల్లయ్య, ఉపసర్పంచ్ ఏశబోయిన అమృత శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, ఎంపీడీవో క్రాంతి, ఎంపీఓ హరీష్, ఎస్సై క్రాంతి కిరణ్, వార్డు మెంబర్లు పెరుమాండ్ల సోమయ్య, దాసరి లచ్చమ్మ, వివో చింతమళ్ళ సంధ్య, వివో భూక్య నెహ్రూ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్, బద్దుల వెంకటమల్లు, చిలువేరు లింగయ్య, బద్దుల తిరుపతి, మాజీ ఎంపీటీసీ ముంజాల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్లు ఎలిజాల యాకయ్య, కాసోజు యాకాంత చారి, గుండెపురి వెంకన్న , పోలు నరసయ్య, పిట్టల ఉపేందర్, భోగ శంకర్, ముంజాల యాకన్న, సిలివేరి గణేష్, సిలివేలు శివాజీ, దేశ బోయిన అనిల్, ఏశబోయిన సంపత్, మందుల అమర్నాథ్, మందుల ముత్తయ్య, భూక్యారం తండా సర్పంచ్ జాటోత్ సోమీ, తౌర్య తండా సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ సిలివేరు భీమయ్య, కాసోజు వెంకటాచారి, కాంబోజు యాకయ్య, పులుగుజ్జ నారాయణ, చంద వెంకన్న, మహిళామణులు కాసోజు రమ, మాదారపు పూలమ్మ, గుండ్ల సుశీల, ఎలిజాల భాగ్యమ్మ, కట్ల లచ్చమ్మ, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడిలో పిల్లల నమోదు వారి భవితకి పునాది.

### కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న



**కేసముద్రం, జూన్ 15(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రేకులతండాలో సోమవారం నిర్వహించిన అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, అంగన్వాడి టీచర్, పిల్లలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పిల్లల పోషణ, విద్య, ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడి కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అన్నారు.

# నేలవిడిచి సాము చేస్తున్న ప్రాంతీయ పార్టీలు !

కాంగ్రెస్ నుంచి విడివడి ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు అన్నీ మళ్లీ కాంగ్రెస్‌లో విలీనం కావాలని, అప్పుడే బిజెపి వ్యతిరేక పోరాటం బలోపేతం అవుతుందని శివసేన ఎంపి సంజయ్ రౌత్ ఈ మధ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎందుకు అన్నారో కానీ, బిజెపిని దెబ్బతీయాలంటే కాంగ్రెస్ బలోపేతం కావాలన్న ఉద్దేశ్యంతో అలా అని వుంటారు. రెండు పార్టీల వ్యవస్థ ఉండివుంటే ఇలాంటిదే జరుగుతుంది. ఇష్టమున్న పార్టీలు ఆ రెండు పార్టీల్లో చేరుతాయి. అది బిజెపి లేదా కాంగ్రెస్ కావచ్చు. కానీ భారత ప్రజాస్వామ్యంలో ప్రాంతాయ పార్టీల పాత్రను తక్కువగా అంచనావేయలేం. ఒకప్పుడు కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యంగా, నిరంకుశంగా చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలు పుట్టుకురావడం చూశాం. కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడి, దేశంలో కమ్యూనిజం అంతం కావడంతో ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టలు తమ ప్రభావం చూపుతున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ నిరంకుశ పాలనపై ఎన్టీఆర్ తిరుగుబాటు చేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి ఇప్పటికీ బలంగా నిలిచింది. ఇటీవల తమిళనాడులో ద్రవిడ పార్టీలపై యుద్ధం ప్రకటించిన టివికె పార్టీ ఏకంగా అధికారంలోకి వచ్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు మనుగడ సాగిస్తున్నాయి. ఆయా పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అయితే జరిగేది కాంగ్రెస్ బలోపేతం మాత్రమే. కాంగ్రెస్ దేశంలో కుటుంబ పాలన సాగిస్తున్న పార్టీ. అక్కడ సోనియా, రాహుల్, ప్రియాంకల పెత్తనం తప్ప ఇతరులకు అఇకారం ఉండదు. పేరుకే ఖర్గే జాతీయ పార్టీ అధ్యక్షుడు. ఆయన మాట కూడా చెల్లుబాటు కాదు. అలాంటి పార్టీలో ప్రాంతీయ పార్టీల విలీనం కావాలన్న ఆలోచన సరికాదు. దీంతో ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదు. అందువల్ల సంజయ్ రౌత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం లేదు. ఇకపోతే కాంగ్రెస్ ముక్త భారత్ పిలుపునిచ్చిన మోడీ కూడా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేక పోయారు. ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కూడా బిజెపి ఏమీ చేయలేకపోతున్నది. దేశంలో ప్రజల ఆదరణ ఉన్నంత వరకు ఏ పార్టీ అయినా ఉంటుంది. బెంగాల్‌ను తీసుకుంటే ప్రాంతీయ పార్టీగా తృణమూల్ విఫలం అయ్యింది. ఒక ఆడబిడ్డ చేతిలో దేశ భద్రతకు భంగం ఏర్పడింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిపోయిన కొద్దిరోజులకే చిన్నాభిన్నం అవుతోంది. ఇది స్వయంకృతంగా చూడాలి. అంతమాత్రాన కాంగ్రెస్‌లో విలీనం అయితే, భ్రష్టత్వం కాంగ్రెస్‌కు కూడా అంటుకుంటుంది. ఇకపోతే ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు బలమైన వాణిని వినిపించడం లేదు. అందుకే ఎన్‌డిఎ వైఫల్యాలపై గట్టిగా పోరాడ లేకపోతున్నాయి. అధికారమే లక్ష్యంగా అన్ని పార్టీలు రాజకీయాలు నడుపుతున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచన చేయడం లేదు. దళితుల గురించి అన్ని పార్టీలు గొప్పలు చెబుతున్నా ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ పూర్తికాలం ముఖ్యమంత్రి అయిన దాఖలాలు లేవు. బెంగాల్లో గతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ పరిపాలించినా అవకాశం దళితులకు దక్కలేదు. తమిళనాడులో డీఎంకే అధికారం కోల్పోయినప్పటికీ మరో ప్రాంతీయ పార్టీ అధికారం చేపట్టింది. కేరళలో అధికారం కోల్పోయాక ఇప్పుడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు క్రమంగా కనుమరుగయ్యే స్థితి కనబడు తున్నది. బిహార్‌లో ఆర్జేడీది అదే పరిస్థితి. ఒడిశాలో కూడా నవీన్ పట్నాయక్ బిజూ జనతాదళ్ అదే బాటలో ఉంది. ప్రాంతీయ పార్టీలు ప్రజల్లో బలంగా లేకపోవడం స్వార్థ చింతనతో పాలన చేయడం, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోక పోవడం వంటి కారణాలతో కనుమరుగు అవుతున్నాయి. ఉమ్మడి ఎపిలో, ఇప్పుడు విభజిత ఎపిలోతెలుగుదేశం పార్టీ ఇంకా గట్టిగా నిలబడి ఉందంటే అందుకు ప్రజల మద్దతు కారణమని చెప్పాలి. వైఎస్ జగన్ ప్రాంతీయ పార్టీని ప్రజలు నమ్మి ఓటేస్తే ఆయన దానిని నిలబెట్టుకోలేక పోయారు. టిడిపి, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ కూడా ఫక్తు కుటుంబ పార్టీలుగా మారాయి. అలాగే తెలంగాణలో బిఆర్ఎస్ కూడా కేవలం కుటుంబ పార్టీగా మారింది. ఇలాంటి పార్టీలను ప్రజలు దీర్ఘకాలం నమ్మరని గుర్తించాలి. ఈ స్థితిలో ప్రాంతీయపార్టీలు మారాలి. సమాజంలో అన్నివర్గాల ప్రజలను కలుపుకుని పోవాలి. ప్రజల ఎజెండాను తమ లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం ఉండాలి. ఆయా రాష్ట్రాల్లో పాలనలో భిన్నత్వం కనిపించాలి. అభివృద్ధిని ఆలంబనగా చేసుకుని ముందుకు సగాలి. లేకుంటే ఆయా పార్టీలను ప్రజలు విసిరి అవత పారేస్తారు. బెంగాల్లో అదే జరిగింది. దేశంలోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిలకు భిన్నంగా పాలన సాగించాలి. ఆయా రాష్ట్రాలను అభివృద్ధిలో ముందు వరసలో నిలబెట్టాలి. జాతీయ పార్టీలకన్నా ప్రాంతీయ పార్టీలే నయమని నిరూపించాలి. ఈ ప్రయత్నంలో తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. దళితులు,గిరిజనలు, బిసిలను రాజకీయంగా ఎంచుకుని వారిని ముందుకు నడిపించారు. ఓ రకంగా ఆయన విప్లవం సాధించారనే చెప్పాలి. అలాగే ఓటు బ్యాంక్ రాజకీయాలకు పోకుండా అభివృద్ధి రాజకీయాలను చేస్తే ప్రజలు తప్పకుండా ప్రాంతీచయ పార్టీలను ఆదరిస్తూనే ఉంటారు.

ఎందుకంటే కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులకు స్వేచ్ఛ ఉండదు. జాతీయ పార్టీ కనుక ఢిల్లీ ఆదేశాలను పాటించాల్సి ఉంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ ముందున్నది. చీమచిటుక్కుమన్నా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలకు చెప్పాల్సిందే. స్వతంత్ర నిర్ణయాలకు అక్కడ ఆస్కారం ఉండదు. ప్రాంతీయ పార్టీలు జాతీయ ప్రత్యామ్నాయంగా మారితేనే కాంగ్రెస్ , బిజెపిలకు కొంత చెక్ పడుతుంది.

# కేరళలో నిఫా వైరస్ కలకలం

**కోజికోడ్ జిల్లాలో ఒక వ్యక్తికి నిఫా వైరస్ నిర్ధారణ**

**మెడికల్ కాలేజీ ఐసియూలో చికిత్స**

**వైద్యశాఖను అప్రమత్తం చేసిన ప్రభుత్వం**

**కేరళలో వైరస్ భయంతో అప్రమత్తం అయిన తమిళనాడు**

దక్షిణ భారత రాష్ట్రాల్లో మరోసారి నిఫా వైరస్ భయం నెలకొంది. కేరళలోని కోజికోడ్ జిల్లాలో ఒక వ్యక్తికి నిఫా వైరస్ సోకినట్లు నిర్ధారణ కావడంతో రాష్ట్ర యంత్రాంగం అత్యవసర చర్యలు చేపట్టింది. కోజికోడ్ లోని రమణట్టుకర మున్సిపాలిటీ పరిధికి చెందిన 43 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం కోజికోడ్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలోని ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. పూణెలిలోని జాతీయ వైరాలజీ సంస్థ నుంచి వైరస్ నిర్ధారణ నివేదిక అందిన వెంటనే కేరళ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేసింది. వైద్య నిపుణుల సూచనల మేరకు బాధితుడికి మోనోక్లోనల్ యాంటీబాడీ చికిత్సను కూడా ప్రారంభించారు. బాధితుడితో ఇటీవల సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించేందుకు అధికారులు విస్తృత స్థాయిలో కాంటాక్ట్ ట్రేసింగ్ నిర్వహించారు. మొత్తం 87 మందిని పర్యవేక్షణ జాబితాలో చేర్చారు. వీరిలో 58 మంది ఆరోగ్య సిబ్బంది, 14 మంది కుటుంబ సభ్యులు, ఐదుగురు స్నేహితులు ఉన్నారు. అధిక ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ముందస్తు జాగ్రత్తగా క్వారంటైన్‌లో ఉంచారు. అయితే, ప్రస్తుతం పర్యవేక్షణలో ఉన్న ఎవరికీ వైరస్ లక్షణాలు కనిపించలేదని, ఇప్పటివరకు సేకరించిన నమూనాల పరీక్ష ఫలితాలు నెగెటివ్‌గా వచ్చాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వైరస్ సమాజంలో విస్తరించిన సూచనలు లేవని, అందువల్ల ప్రస్తుతం కంటైన్‌మెంట్ జోన్లు ప్రకటించే అవసరం లేదని అధికారులు తెలిపారు. పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం నిపుణుల బృందం కూడా కోజికోడ్ కు చేరుకుంది. కేరళలో నిఫా కేసు వెలుగులోకి రావడంతో పొరుగు రాష్ట్రం తమిళనాడు కూడా అప్రమత్తమైంది. కేరళతో సరిహద్దు కలిగిన నీలగిరి, కోయంబత్తూర్, తేని, కన్యాకుమారి, కడలూరు జిల్లాల్లో ఆరోగ్య శాఖలను సిద్ధంగా ఉంచింది. తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ తదితర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించి కేరళ నుంచి వచ్చే ప్రయాణికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారిని వైద్య శిబిరాలకు తరలించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచుతున్నారు. కేరళ నుంచి తమిళనాడులోకి వైరస్ వ్యాపించకుండా నిరోధించడానికి సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకునే ప్రాంతాలతో పాటు పర్యాటక ప్రాంతాలైన నీలగిరి (ఊటీ), కోయంబత్తూరు జిల్లాలపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. తమిళనాడు పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం.. కేరళ సరిహద్దుల్లోని వాలామార్, ఉడుమలైపేట, నాడుగాని, తాళూర్, చోలాడి, పాట్టవయల్ సహా 13 కీలక అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందాలను మోహరించింది. చెక్‌పోస్టుల వద్ద 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులు, నిత్యం పనుల కోసం సరిహద్దులు దాటే వలస కూలీలకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, వాంతులు వంటి నిఫా ప్రాథమిక లక్షణాలు ఉన్నవారిని అధికారులు ప్రత్యేకంగా గుర్తిస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని వెంటనే ఐసోలేషన్‌కు తరలించేందుకు సరిహద్దుల్లో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. నీలగిరి జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేట్ క్లినిక్‌లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జ్వరం లేదా మెదడు వాపు లక్షణాలతో వచ్చే రోగుల వివరాలను, వారి ట్రావెల్ హిస్టరీని నిరంతరం గమనించాలని, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే స్టేట్ సర్వైలెన్స్ విభాగానికి నివేదించాలని స్పష్టం చేశారు.

ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు నిఫా వైరస్ వ్యాప్తికి అనుకూల కాలంగా భావిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. గబ్బిలాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలకు దూరంగా ఉండాలి. గబ్బిలాలు లేదా పక్షులు కొరికిన పండ్లను తినకూడదు. పెంపుడు జంతువులను తాకిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.

తీవ్రమైన జ్వరం, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి.ప్రజలు పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఫ్యూచర్ సిటీ కోసం శరవేగంగా అడుగులు

## సింగపూర్ కంపెనీకి మాస్టర్ ప్లాన్ బాధ్యతలు?

ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి ఇటీవలఏ అక్కడ ఫ్యూచర్ సిటీ వెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. దీనికితోడు మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేస్తున్నారు. రానున్న ఆరేడేళ్లలో ఫ్యూచర్ సిటీని అందుబాటులోకి తీసుకుని రావడం లక్ష్యంగా శరవేగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనికితోడు కొన్న ప్రభుత్వ కార్యాలయాలను అక్కడికి తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నారు. ఇదే క్రమంలో ఫ్యూచటర్ సిటీ మాస్టర్ ప్లాన్ ఈ బాధ్యతలను సింగపూర్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించినట్లు తెలుస్తున్నది. ఇందుకోసం గ్లోబల్ టెండర్లను పిలువగా.. ఆరు సంస్థలు టెండర్లలో పాల్గొన్నాయి. అందులో సింగపూర్‌కు చెందిన డీపీ ఆర్కిటెక్ట్స్ అనే సంస్థ లోయెస్ట్ బిడ్డర్‌గా నిలిచిందని సమాచారం.దీంతో ఆ సంస్థకే మాస్టర్ ప్లాన్ తయారీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించినట్లు సమాచారం. 765 చదరపు కిలోమీటర్ల మేర ఫ్యూచర్ సిటీకి ఆ సంస్థ మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నది. 9 నెలల్లో మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి ఇచ్చేలా సంస్థకు బాధ్యతలు అప్పగించినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. తొలిదశలో భాగంగా 30 వేల ఎకరాలపై మాస్టర్ ఎ÷-లాన్‌ను సిద్ధం చేయనున్నారు. అందులో భాగంగా వేటికి ఎంత భూమి వినియోగించాలి.. మౌలికవసతుల అవసరాలు, అభివృద్ధి ప్రాధాన్యాలను ప్లాన్‌లో పొందుపరచ నున్నారు. మొత్తంగా 30 వేల ఎకరాల్లో 13 వేల ఎకరాలను మౌలికవసతులు, పారిశ్రామిక అవసరాల అభివృద్ధికి వాడుకోబోతున్నారు. డెవలప్‌మెంట్‌లో భాగంగా లైఫ్‌సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తున్నది. 13 వేల ఎకరాల్లో సింహభాగం లైఫ్?సైన్సెస్‌కు కేటాయించనున్నారు. 4 వేల ఎకరాల్లో లైఫ్‌సైన్సెస్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత 2,177 ఎకరాల్లోఎలక్ట్రానిక్స్ అండ్? అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్? జోన్‌ను అభివృద్ధి చేస్తారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు ట్రెండ్, డిమాండ్ పెరగడంతో దానికీ ప్రాధాన్యం ఇచ్చారు. ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎనర్జీ పార్క్ కోసం దాదాపు 2 వేల ఎకరాలు కేటాయించినట్లు తెలిసింది. ఏఐ సిటీ కోసం 400 ఎకరాలు, డేటా సెంటర్ హబ్ కోసం 310 ఎకరాలు, హెల్త్ సిటీకి 594 ఎకరాలు, ఎడ్యుకేషన్ అండ్ యూనివర్సిటీ డిస్ట్రిక్ట్ కోసం 255 ఎకరాల కేటాయింపులు చేసినట్టు చెబుతున్నారు. వాటితోపాటు రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌ల అభివృద్ధి కోసం 2,477 ఎకరాలను కేటాయించారు. మిక్స్డ్‌యూజ్‌పర్పస్‌లో ఎంటర్‌టైన్‌మెంట్, స్పోర్ట్స్, ఫర్నీచర్? మాన్యుఫ్యాక్చరింగ్‌కు కూడా భూములు కేటాయించినట్టు చెబుతున్నారు. ట్రాన్స్‌పోర్ట్ కారిడార్లు, యుటిలిటీ నెట్‌వర్క్స్, సోషల్? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాణిజ్య ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలను మాస్టర్ ప్లాన్‌లో పొందు పరచనున్నారు. ప్రస్తుతం ఎఫ్?సీడీఏ ప్రాంతం వివిధ హద్దుల్లోకి వస్తున్నది. ఉత్తర భాగంలోని కొన్ని ప్రాంతాలు హెచ్‌ఎండీఏ, మధ్యభాగంలో హైదరాబాద్ ఫార్మా సిటీ ఏరియా ఉంటున్నది.

## అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం: భారతీయులకు 5 విధాలుగా ఊరట

అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంటోంది. దశాబ్దాలుగా ఉప్పునిప్పులా ఉన్న అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరే సూచనలు కనిపిస్తున్నాయి. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం, కాల్పుల విరమణ పొడిగింపు, ఇరాన్‌పై ఆంక్షల సడలింపు, అణు చర్చల పునరుద్ధరణ వంటి అంశాలతో కూడిన ఈ ముసాయిదా ఒప్పందంపై ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోంది. ఈ ఒప్పందం కార్యరూపం దాలిస్తే, అది ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలను, రవాణా ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది. ఈ వార్తల నేపథ్యంలో ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు తగ్గడం ప్రారంభించాయి. 'న్యూస్ 18' కథనం ప్రకారం... ఈ పరిణామం భారతదేశానికి, ముఖ్యంగా సామాన్య ప్రజలకు అనేక విధాలుగా మేలు చేయనుంది. భారత్ తన ముడి చమురు అవసరాల్లో 85 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ఇందులో సుమారు 60 శాతం చమురు హోర్ముజ్ జలసంధి మార్గం గుండానే రవాణా అవుతుంది. ప్రపంచంలోని మొత్తం చమురు వాణిజ్యంలో 20 శాతం ఇక్కడి నుంచే సాగుతుంది. ఈ నేపథ్యంలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గితే, అది భారత ఆర్థిక వ్యవస్థకు భారీ ఊరటనిస్తుంది. ఈ ఒప్పందం ద్వారా భారతీయులు పొందగల ఐదు ప్రధాన ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం.

**1. పెట్రోల్, డీజిల్ ధరల తగ్గుదల** అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గితే, దాని ప్రత్యక్ష ప్రభావం దేశీయ పెట్రోల్, డీజిల్ ధరలపై పడుతుంది. ఇరాన్ నుంచి చమురు సరఫరా పెరిగే అవకాశం ఉండటం, రవాణా మార్గాలపై రిస్క్ ప్రీమియం తగ్గడం వంటి కారణాలతో చమురు ధరలు దిగివస్తాయి. ఇది వాహనదారులకు తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. లేదా కనీసం ధరల పెంపునకు అడ్డుకట్ట వేస్తుంది.

**2. విమాన ప్రయాణ చార్జీలు చౌక** చమురు ధరల తగ్గుదల ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఆాఫ్) ధరలను కూడా తగ్గిస్తుంది. విమానయాన సంస్థలకు నిర్వహణ వ్యయంలో ఇంధనానిదే సింహభాగం. ఏటీఎఫ్ ధరలు తగ్గితే, విమానయాన సంస్థలు దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో, ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వెళ్లే విమానాల టికెట్ ధరలను తగ్గించే అవకాశం ఉంటుంది.

**3. ఆహార ద్రవ్యోల్బణానికి కళ్లెం** డీజిల్ ధరలు తగ్గితే కూరగాయలు, పండ్లు, ఇతర నిత్యావసర సరుకుల రవాణా ఖర్చులు తగ్గుతాయి. ఇది ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, గల్ఫ్ దేశాలు యూరియా వంటి ఎరువుల ప్రధాన ఎగుమతిదారులు.

## ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవాలి: అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్.



**మహబూబాబాద్, జూన్ 15(నంది పత్రిక):** మానవతా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచనల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా జిల్లా జర్నలిస్టులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన సేవలను అందించే అవకాశముంటుందని తెలిపారు. సేవాభావం కలిగిన ప్రజలు, యువత, ఉద్యోగులు, జర్నలిస్టులు రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని సభ్యత్వ నమోదు చేసుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి' ప్రథమ ప్రాధాన్యత:

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**మహబూబాబాద్, జూన్ 15(నంది పత్రిక):** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై, పాఠశాలలు రీ-ఓపెన్ అయినందున విద్యాశాఖ, పంచాయతీ, మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికే 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పురుషోత్తం లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని అధికారులు అత్యంత బాధ్యతగా స్వీకరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, చట్ట నిబంధనల ప్రకారం అర్హులకు తక్షణమే న్యాయం చేయాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని, మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎక్కడా రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు ప్రధానంగా భూ సమస్యలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ పథకం, స్థానిక మున్సిపాలిటీ, పంచాయతీ సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 215 దరఖాస్తులు వచ్చాయనీ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆయా శాఖల వారీగా కంప్యూటరైజ్ చేసి, సంబంధిత అధికారులకు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేశారు. నిర్ణీత కాలవ్యవధిలోగా వీటికి పరిష్కారం చూపి, నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలని, దరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) అదనపు కలెక్టర్ ఇంచార్జ్ స్థానిక సంస్థలు పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల అధికారులు, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం

**ట్రూత్ సోషల్ మీడియాలో ప్రకటించిన ట్రంప్**

**ఒప్పందాన్ని స్వాగతించిన ప్రపంచ దేశాలు**

పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెర పడింది. అమెరికా-ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. ఈ వారం చివర్లో దీనిపై సంతకాలు జరగనున్నాయి. మూడు నెలలకు పైగా సాగిన యుద్ధం ముగిసిపోవడంతో భారత్ సహా ప్రపంచదేశాలు హర్షం వ్యక్తంచేశాయి. ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ.. పశ్చిమాసియాలో సుస్థిర శాంతి నెలకొనాలని ఆకాంక్షించాయి. నెలల తరబడి ఉత్కంఠ రేపిన పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని ప్రపంచ దేశాలు ఏకగ్రీవంగా స్వాగతించాయి. ప్రాంతీయ స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అంతర్జాతీయ ఆర్థిక రంగానికి ఊరటనిచ్చేందుకు ఈ ఒప్పందం ఒక అద్భుతమైన దౌత్యపరమైన మలుపు అని ప్రపంచ దేశాల నేతలు అభివర్ణించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఈ చారిత్రాత్మక ఒప్పందానికి పాకిస్థాన్ ప్రధానంగా మధ్యవర్తిత్వం వహించగా.. ఖతార్, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు దీనిపై హర్షం వ్యక్తం చేశాయి. ఈ ఒప్పందం పూర్తయినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! ప్రపంచ నౌకలారా, మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి. ఆయిల్ ప్రవహించనివ్వండి!' అని ట్రంప్ ఉత్సాహంగా ట్వీట్ చేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. ఈ డీల్‌తో హర్మూజ్ జలసంధిలో ఇకపై నౌకల రవాణా నిరాటంకంగా, స్వేచ్ఛగా జరుగుతుందని ఆశిస్తున్నాం. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం చేపట్టే అన్ని చర్యలకు భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుంది. ఈ పరిణామాలను స్ఫూర్తిగా తీసుకుని ఉక్రెయిన్-రష్యా కూడా శాంతి ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షిస్తున్నాం అని మంత్రిత్వ శాఖల అంతర్గత సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యపరంగా చారిత్రక డీల్ జరగడం అభినందనీయం. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవనానికి మార్గం సుగమం చేశాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com